http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 30 మార్చి 2026

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagtiyala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?



- హౌస్ కమిటీ కాదు సీబీసీఐడీ కాదు, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దాం
- తప్పు జరిగిందని సీఎం, మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకున్నారన్న హరీశ్‌రావు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పగబట్టి సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు

హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? అని ప్రశ్నించారు. తన బావమరిది, తమ్ముడిపై సీఎం ఆరోపణలు చేశారన్న ఆయన సీఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేశారు. తన బావమరిది, తమ్ముడిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమని ప్రకటించారు. సీఎం తమ్ముడు, బావమరిదిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమా? - మిగతా3లో



## బీజేపీ అధికారంలోకి వస్తే అనేక కష్టాలు

- చికెన్, చేపలు, గుడ్లు కూడా ప్రజలు తినలేరు: మమత
- ప్రజల ఆహారం అలవాట్లపై బీజేపీ ఆంక్షలు విధిస్తుందన్న మమతా బెనర్జీ
- బీజేపీ పాలనలో మాంసం తినే అవకాశాలను ప్రజలు కోల్పోతారని వెల్లడి
- బీజేపీ నేతలు అల్లర్లు జరిగేలా ప్రజలను రెచ్చగొడతారు

## కన్నవారికి అండగా కొత్త చట్టం

- 'తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత' బిల్లుకు ఆమోదం
- తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, పర్యవేక్షణ బిల్లు-2026 ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఇలాంటి చట్టం తీసుకొచ్చామని వెల్లడి
- సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారని ఆవేదన



హైదరాబాద్

రాష్ట్రంలోని వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ వ్యవస్థల్లో వస్తున్న మార్పుల నేపథ్యంలో పెద్దలను నిర్లక్ష్యం చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం "తల్లిదండ్రుల సంరక్షణ - ఉద్యోగుల బాధ్యత బిల్లు"ను రూపొందించింది. ఈ బిల్లును శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ద్వారా ఉద్యోగులు తమ తల్లిదండ్రులను సంరక్షించకపోతే వారి వేతనం నుంచి ఒక భాగాన్ని నేరుగా తల్లిదండ్రులకు అందించే విధానం అమల్లోకి రానుంది. పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారన్న రేవంత్ రెడ్డి, పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రులను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చామని అన్నారు. మన దేశంలో బాలలు, వృద్ధులు, వికలాంగుల కోసం అనేక చట్టాలు ఉన్నాయని, - మిగతా3లో

## మాజీ కారు డ్రైవర్ కుమారుడికి టికెట్ ఇచ్చిన విజయ్

- తండ్రీకొడుకులు ఎమో
- మరికొద్ది రోజుల్లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు
- ఈ క్రమంలో టీవీకే అభ్యర్థుల జాబితా రిలీజ్
- తన మాజీ కారు డ్రైవర్ కొడుకుకి టికెట్ ఇచ్చిన విజయ్





## కేరళలోనూ మార్పు తప్పదు

- కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వ నిధులను దోచేశాయి
- కేరళ పాలక్కాడ్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రధాని మోదీ
- పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తక్కువ ఉండేలా కేంద్ర ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది
- ఈసారి రాష్ట్రంలో ఎన్‌డీఏ అధికారం చేపట్టబోతోంది
- దశాబ్దాలుగా కుంభకోణాల మధ్య ఎల్‌డీఎఫ్, యుడీఎఫ్ అధికారాన్ని మార్చుకుంటూ వచ్చాయి



## అసోం ప్రజలకు కాంగ్రెస్ '5 హామీలు'

- ఆదివాసీలకు శాశ్వత భూమి పట్టా
- రూ.25లక్షల ఆరోగ్య బీమా!
- అసోం ఎన్నికలు 2026- ప్రజలకు 5 గ్యారెంటీలు ప్రకటించిన కాంగ్రెస్
- మహిళలకు నెలవారీ నగదు బదిలీ
- సీనియర్ సిటిజన్లకు నెలకు రూ.1250 చెల్లింపు

## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్



- ప్రకటించిన స్పీకర్
- బీఆర్ఎస్ శాసనసభ్యుల సస్పెన్షన్ కోసం తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు
- ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్
- బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు రెండు రోజులపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్
- బెదిరించే ధోరణిలో కౌశిక్‌రెడ్డి ప్రవర్తన

హైదరాబాద్

తెలంగాణలో మైనింగ్ అక్రమాలపై హౌసింగ్ కమిటీ వేయాలంటూ శాసనసభలో ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించగా సభ్యుల అంగీకారంతో తీర్మానాన్ని ఆమోదించారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు రెండు రోజులపాటు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను సస్పెండ్ చేశారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని, జగదీశ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, గంగుల కమలాకర్, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు, పద్మారావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, సబితాఇంద్రారెడ్డి, - మిగతా3లో



## ఈ 19 కుంభకోణాలపై విచారణ జరిపించాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ లేఖ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల లేఖ
- కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలపై విచారణ జరపాలని డిమాండ్
- మంత్రి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద నిరసన

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ శాసనసభాపక్షం లేఖ రాసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలపై విచారణ జరపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ లేఖలో డిమాండ్ చేశారు. అవినీతి, కుంభకోణాలపై సభా సంఘం లేదా సిట్టింగ్ జడ్జితో పాటు మరో 19 అంశాలపై విచారణ చేయించాలని పేర్కొన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే ఆరోపణలు - మిగతా3లో



## బీజేపీ హయాంలో దళిత, ఆదివాసీలపై వివక్ష, అకృత్యాలు తీవ్రం

- 2016 నాటి 'ఉనా కొరడా దెబ్బల ఘటన' బాధితులకు మద్దతు
- దళిత, ఆదివాసీ వర్గాల ప్రతినిధుల బృందంతో భేటీ
- ఉనా ఘటన బాధితులు నేటికీ న్యాయం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు.

# కేరళలోనూ మార్పు తప్పదు



కేరళలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వ నిధులను దోచేశాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి పరులు దోచుకున్న డబ్బును తిరిగి వసూల్ చేసి కేరళ అభివృద్ధికి ఖర్చుచేస్తుందని తెలిపారు. ఈసారి రాష్ట్రంలో ఎన్డీఏ అధికారం చేపట్టబోతోందని జోస్యం చెప్పారు. కేరళ పాలక్కాడ్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మోదీ, కేరళ దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాల మధ్య నలిగిపోతోందని వివరించారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు 'బీ- టీమ్' ఆరోపణలు చేసుకుంటూ, కేరళలో బీజేపీయే అసలైన పోటీదారు అని అంగీకరిస్తున్నాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. దశాబ్దాలుగా కుంభకోణాల మధ్య ఎల్డీఎఫ్, యుడీఎఫ్ అధికారాన్ని మార్చుకుంటూ వచ్చాయని, అయినా ఒకరిపై ఒకరు ఎన్నడూ చర్యలు తీసుకోలేదని మోదీ ఆరోపించారు. ప్రతీ రంగంలో ప్రజల కోసం ఖర్చు చేయాల్సిన డబ్బును కమ్యూనిస్టు ప్రభుత్వం దోపిడి చేసిందన్నారు. కేరళ ప్రజలు అధికార మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం ఉందని, మార్పు సందేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీజేపీ కార్యకర్తల అవిశ్రాంత కృషితో ఎన్డీయే ప్రభుత్వం కొలువుతీరుతుందని జోస్యం చెప్పారు. కేరళను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా బీజేపీ తీర్చిదిద్దుతుందని, మోదీ హామీల గ్యారెంటీలతో రాష్ట్రం ముందుకు సాగుతుందని ప్రధాని పేర్కొన్నారు.

కేరళ ప్రభుత్వం ఇప్పుడు రూ. 5 లక్షల కోట్లకు పైగా రుణభారంతో సతమతమవుతోంది. ఈ అప్పు రెండేళ్లలో మూడింతలు పెరిగింది. రాష్ట్ర ఉద్యోగులకు సమయానికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎన్డీఏ అధికారంలోకి వస్తే అవినీతిపరుల నుంచి డబ్బును రికవరీ చేసి రాష్ట్రాభివృద్ధికి ఖర్చు చేస్తాం. రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు, ప్రజల కఠోర శ్రమ ఎక్కడికి పోతోందని కేరళ ప్రజలు అడుగుతున్నారు. సమాధానం ఒక్కటే. అది ఎల్డీఎఫ్ (సీఎం పినరయి విజయన్ ప్రభుత్వం) జేబుల్లోకి. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, ఈ డబ్బు తిరిగి ప్రజల జేబుల్లోకి వెళ్లి కేరళ ప్రజల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. గత 10 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఒక్క కొత్త పారిశ్రామిక ప్రాజెక్ట్ కూడా కేరళలో ప్రారంభం కాలేదు.

"కాంగ్రెస్, వామపక్షాలు ఎక్కడ అధికారంలోకి వచ్చినా అంతా నాశనం చేస్తాయనే ట్రాక్ రికార్డ్ ఉంది. బంగాల్?, త్రిపురను కమ్యూనిస్టులు ఎలా నాశనం చేశారో దేశం మొత్తానికి తెలుసు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్? ఏం చేసిందో అందరూ చూశారు. అవే దుర్మార్గపు పథకాలతో కేరళను కూడా నాశనం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ల బకాయిల విషయంలో కేరళలో పెద్ద వివాదం చెలరేగింది. వీటన్నిటింపైనా వామపక్షాలపై దాడి చేస్తుంది కాంగ్రెస్. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట కూడా పరిస్థితి దారుణంగానే ఉంది. పొరుగున ఉన్న కర్ణాటకనే చూడండి. అక్కడ కూడా చాలా అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. హిమాచల్ ప్రదేశ్ కూడా ఆర్థిక సంక్షోభంలో ఉంది. ఇదే కాంగ్రెస్ పాలన మోడల్." అని ప్రధాని మోదీ ఆరోపించారు. "కేరళ దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాల మధ్య చిక్కుకుపోయింది. మేం అధికారంలోకి వస్తే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. అనేక కుంభకోణాలకు పాల్పడుతూ రెండు కూటములు అధికారాన్ని మార్చుకుంటున్నాయి. కానీ, ఒకరిపై ఒకరు ఏనాడూ చర్యలు తీసుకోలేదు. నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ రాష్ట్రాన్ని దోచుకున్నాయి. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ఈ రెండు కూటములు, పార్టీలు కలిసి పనిచేస్తాయి. రాష్ట్రంలో మాత్రం ప్రత్యర్థులుగా నటిస్తాయి." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**'యుద్ధ ప్రభావం దేశంపై తక్కువ ఉండేలా కేంద్రం అవిశ్రాంతంగా కృషి'**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తక్కువ ఉండేలా కేంద్ర ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ప్రపంచ నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నానని, భారతీయుల భద్రతకు అన్ని దేశాలు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయని ప్రధాని వివరించారు. భారతీయులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా రాయబార కార్యాలయాలు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

# అసోం ప్రజలకు కాంగ్రెస్ '5 హామీలు'



అసోం ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆదివారం 5 హామీలు ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే మహిళా సంక్షేమం, అందరికీ ఆరోగ్య సంరక్షణ, భూ హక్కులు, జుబీన్ గార్గ్ మృతి కేసులో న్యాయం అందిస్తామని హామీ ఇచ్చింది. అసోంలోని నౌబోయిచాలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ 5 హామీలను ప్రకటించారు. "కాంగ్రెస్ అధికారంలోని వస్తే మహిళలకు నెలవారీ నగదు బదిలీ చేస్తాం. అంతేకాదు, వ్యాపారం ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి సిద్ధంగా ఉన్న మహిళలకు అదనంగా రూ.50వేలు సాయం అందిస్తాం. అన్ని కుటుంబాలకు రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తాం. 10 లక్షల మంది ఆదివాసీలకు శాశ్వత భూమి పట్టాలు ఇస్తాం. రాష్ట్రంలోని సీనియర్? సిటిజన్లకు నెలకు రూ.1250 చొప్పున ఇస్తాం. జుబీన్ గార్గ్ మృతి కేసులో 100 రోజుల్లో న్యాయం చేస్తాం." 'మా పార్టీ మహిళలకు భేషరతుగా నగదు బదిలీ, వ్యాపారానికి ఆర్థిక సాయం చేస్తుంది. బీజేపీ సర్కార్‌లాగా మహిళలు మా పార్టీలో సభ్యులుగా ఉండాలని మేము అడగము' అని ఖర్గే అన్నారు.

**బీజేపీ విచ్చలవిడి అవినీతి**

అసోంలోని బీజేపీ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతోందని ఖర్గే విమర్శించారు. ప్రజలను దోచుకొని, దిల్లీలోని తమ నాయకుల, వారి కుటుంబాల ఖజానాను నింపడానికి అసోం బీజేపీ తన డబుల్ ఇంజిన్?ను ఉపయోగిస్తోందని దుయ్యబట్టారు. 'అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ఒక 'నకిలీ ముఖ్యమంత్రి'. ఎందుకంటే, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, గిరిజన నాయకుడు సర్బానంద సోనోవాల్?తో కలిసి పోటీ చేసింది. కానీ ఎన్నికల తర్వాత హిమంత బిశ్వ శర్మ ఆ గిరిజన నేతను తొలగించి అసోం ముఖ్యమంత్రి పీఠాన్ని చేజిక్కించుకున్నారు. శర్మ ప్రభుత్వం ప్రజలను భయపెడుతూ, భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది. రాష్ట్ర ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తోంది' అని ఖర్గే ఆరోపించారు. 'హిమంత బిశ్వ శర్మ ప్రజల్లో భయాన్ని రేకెత్తిస్తున్నారు. ఆయనతో లేని వారని ఇబ్బందుల్లోకి నెడుతున్నారు. అటువంటి రాజకీయాలకు భయపడకండి' అని ఖర్గే అన్నారు.

**100 రోజుల్లో న్యాయం!**

'జుబీన్ గార్గ్ దారుణ హత్యకు గురయ్యారు. ఆయన కేసును 100 రోజుల్లో పరిష్కరిస్తాం. నేరస్థులను ఎట్టిపరిస్థితుల్లోనూ తప్పించుకోనివ్వం' అని మల్లికార్జున ఖర్గే ప్రకటించారు.

**ఆదివాసీలకు పట్టా భూములు**

తమ ప్రభుత్వం వస్తే ప్రస్తుతం ఉన్న వార్షిక కేటాయింపుల విధానాన్ని తొలగించి, 10 లక్షల మంది ఆదివాసీలకు శాశ్వత భూపట్టాలు ఇస్తామని ఖర్గే ప్రకటించారు. దీని వ్లల ప్రజలు పరిపాలన యంత్రాంగం చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని, వారి భూహక్కులు శాశ్వతంగా భద్రంగా ఉంటాయని పేర్కొన్నారు. సామాజిక భద్రతను కల్పిస్తూ సీనియర్ సిటిజన్లకు నెలకు రూ.1,250 చొప్పున భత్యం ఇచ్చే అంశాన్ని తమ మ్యానిఫెస్టోలో చేర్చామని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన అసోం ఓటర్లను కోరారు.

**విజయం కోసం కాంగ్రెస్ తహతహ**

తరుణ్ గొగోయ్ మరణం తర్వాత అసోం కాంగ్రెస్‌లో శూన్యత ఏర్పడింది. ఆ లోటును ఈ ఎన్నికల్లో గౌరవ్ గొగోయ్ భర్తీ చేస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. ఇటీవల లోక్‌సభలో తన గళాన్ని బలంగా వినిపించిన గౌరవ్?, రాష్ట్రంలో మళ్లీ పార్టీకి ఊపిరి పోశారు. బీజేపీలో ఉన్న అసంతృప్త నేతలను చేర్చుకోవడం, గిరిజన వర్గాలకు ఎస్టీ హోదా హామీ ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును పెంచుకోవాలని చూస్తోంది. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు ఇటీవల పార్టీ మారడం ప్రధాన ప్రతిబంధకంగా మారింది. ప్రస్తుత ప్రతికూలతల మధ్య రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న గౌరవ్ గొగోయ్ అసోంలో పెద్ద నాయకుడిగా ఎదుగుతుండడం కాంగ్రెస్‌కు ఉపశమనం కలిగించే అంశం. మరి ఆయన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్?కు విజయం చేకూర్చిపెడతారో, లేదో చూడాలి.

# బీజేపీ అధికారంలోకి వస్తే అనేక కష్టాలు



బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజల ఆహారపు అలవాట్లపైనా ఆంక్షలను విధిస్తుందని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలనలో చేపలు, మాంసం, గుడ్లు తినే అవకాశాలనూ ప్రజలు కోల్పోతారని ఆమె వ్యాఖ్యానించారు. ఆదివారం పురూలియా జిల్లా మన్‌బజార్ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మమత ప్రసంగించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని ప్రజలు చేపలను తినరని, ఒకవేళ బంగాల్‌లోనూ ఆ పార్టీ గెలిస్తే మాంసం, గుడ్లు తినడంపై ఆంక్షలను విధిస్తుందని ఆమె హెచ్చరించారు. బీజేపీ ఏకపక్షంగా వ్యవహరిస్తుందని, దానికి ఏ మతంపైనా నమ్మకం లేదని దీదీ పేర్కొన్నారు. బీజేపీ నేతలు అల్లర్లు జరిగేలా ప్రజలను రెచ్చగొడతారని, అల్లర్లతో, ప్రజలను చంపడం ద్వారా వాళ్లు అధికారంలోకి వస్తారని టీఎంసీ అధినేత్రి ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గిరిజనులు, మహిళలు, బంగాలీలపై పెద్దసంఖ్యలో దాడులు జరిగాయన్నారు. కానీ టీఎంసీ ప్రభుత్వం ఏ ఒక్క వర్గాన్నీ ఆవిధంగా అణచివేయలేదని పేర్కొన్నారు.

నా ప్రాణాలు తీసేందుకు కుట్ర పన్నుతున్నారా ? : మమత

టీఎంసీ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్చి 28న విడుదల చేసిన ఛార్జ్‌షీట్‌పై సీఎం మమత ఘాటుగా స్పందించారు. గతంలో షా చేసిన పనులకు ఆయనపై ఛార్జ్‌షీట్‌ను నమోదు చేయాలని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల టైంలో తన కాలికి అయిన గాయం గురించి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై దీదీ తీవ్ర అభ్యంతరాన్ని వెలిబుచ్చారు. తాను సరిగ్గా ఎన్నికల టైంలోనే బ్యాండేజీని కట్టుకొని ప్రజల్లోకి వెళ్తాను అనేలా షా మాటలు ఉన్నాయని ఆమె మండిపడ్డారు. గతంలో తాను చాలాసార్లు మరణం అంచుల వరకు వెళ్లొచ్చానని, కావాలంటే డాక్టర్ల రిపోర్టులను చూసుకోవాలని కేంద్ర హోంమంత్రికి మమత సూచించారు. 2021 ఎన్నికల్లో తాను వీల్‌ఛైర్‌పై ఎన్నికల ప్రచారం చేయాల్సి వచ్చిందని, అప్పట్లో బీజేపీ వాళ్లే ఉద్దేశపూర్వకంగా తన కాలికి గాయమయ్యేలా చేశారా అని ఆమె ప్రశ్నించారు. తన ప్రాణాలను తీసేందుకు బీజేపీ వాళ్లు కుట్ర పన్నుతున్నారా అని దీదీ అడిగారు.

**లక్ష్మీర్ భండార్ స్కీంను పక్కన పెడతారు**

బంగాల్‌లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి గెలిస్తే మహిళల కోసం తాము తీసుకొచ్చిన లక్ష్మీర్ భండార్ పథకాన్ని పక్కన పెడుతుందని మమత పేర్కొన్నారు. సరిగ్గా ఈ ఎన్నికలకు ముందు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పేరుతో 1.2 కోట్ల మంది పేర్లను ఓటరు జాబితాల నుంచి బీజేపీ తొలగించిందని ఆమె ఆరోపించారు.

అసోంలోకి విదేశీయుల చొరబాటును ఆపితే సరిపోదని, రాష్ట్రంలోని వలసదారులను గుర్తించి స్వదేశాలకు పంపించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. గత పదేళ్లుగా అసోంలోకి విదేశీయుల చొరబాట్లను ఆపేందుకు బీజేపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలను చేపట్టిందని ఆయన తెలిపారు. అసోంలోని సోనిత్‌పుర్ జిల్లా ధేకియాజులీ అసెంబ్లీ స్థానంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా ప్రసంగించారు. విదేశీ చొరబాటుదారులను రక్షించేందుకే కొన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తున్నారని ఆయన విమర్శించారు. అసోం రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ గౌరవ్ గొగోయ్ కూడా చొరబాటుదారులను కాపాడాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు. ఈవిషయంలో వైఖరి ఏమిటో రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాలని గౌరవ్ గొగోయ్‌ను కోరారు. కాంగ్రెస్ హయాంలో దేశ భద్రతను సీరియస్‌గా తీసుకోలేదని, మనదేశంలోని ప్రజలను చంపేలా పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహించిందని అమిత్‌షా ఆరోపించారు. మళ్లీ హిమంత బిస్వ శర్మను సీఎంగా చేసేందుకు బీజేపీకే ఓటు వేయాలని రాష్ట్ర ప్రజలను కోరారు.

**అసోంలో బీజేపీకి హ్యాట్రిక్ ఖాయం : బీజేపీ చీఫ్**

అసోంలో బీజేపీ హ్యాట్రిక్ కొడుతుందని, వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం అసోంలోని తీన్ సుకియా జిల్లా మార్ఘెరిటీ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన ప్రసంగించారు. గతంలో అసోంను పాలించిన కాంగ్రెస్ పార్టీ ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడిందని నితిన్ నబిన్ మండిపడ్డారు. రాష్ట్రంలో మూడోసారి బీజేపీ గెలవడం, మళ్లీ హిమంత బిస్వ శర్మ సీఎం కావడం ఖాయమన్నారు. అసోంలో బీజేపీ అధికారంలోకి రాకముందు కేవలం హింస, నిరసనల గురించే చర్చ జరిగేదని ఆయన పేర్కొన్నారు. 2016లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యావత్ దేశం అసోం గురించి మాట్లాడుకోవడం మొదలైందన్నారు.

## బీజేపీ హయాంలో

## దళిత, ఆదివాసీలపై వివక్ష, అకృత్యాలు తీవ్రం



గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వ హయాంలో దళిత, ఆదివాసీ వర్గాలపై ద్వేషం, వివక్ష, అకృత్యాలు తీవ్రమయ్యాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 2016 నాటి 'ఉనా కొరడా దెబ్బల ఘటన' బాధితులకు మద్దతు తెలుపుతూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. వారికి న్యాయం జరిగేంత వరకు వారి గళాన్ని వినిపిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. గుజరాత్‌కు చెందిన ఉనా ఘటన బాధితులతో సహా దళిత, ఆదివాసీ వర్గాల ప్రతినిధుల బృందంతో ఇటీవల జరిపిన భేటీకి సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. "గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వ హయాంలో దళిత, ఆదివాసీ వర్గాల పట్ల ద్వేషం, వివక్ష, అకృత్యాలు తీవ్రమయ్యాయి. ఉనా ఘటన బాధితులు నేటికీ న్యాయం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇది కేవలం కొన్ని అక్కడక్కడా జరిగే ఘటనలకు సంబంధించిన విషయం కాదు. బలహీన వర్గాల గళాలను అణచివేస్తూ, నేరస్తులు మాత్రం శిక్ష నుంచి తప్పించుకునే ఒక వ్యవస్థ వైఫల్యాన్ని ఇది సూచిస్తుంది. గతంలో నేను ఈ కుటుంబాలకు అండగా నిలిచాను. ఇప్పుడు కూడా వారికి అండగా నిలుస్తున్నాను. న్యాయం జరిగేంత వరకు వారి గళాన్ని వినిపిస్తూనే ఉంటాను. ఉనా బాధితులు నేటికీ న్యాయస్థానాల తలుపులను తడుతూనే ఉన్నారు. గత పదేళ్లుగా బాధితులు న్యాయం కోసం ఇంటింటికీ తిరుగుతూనే ఉన్నారు. బీజేపీ పాలిత గుజరాత్‌లో దళితులు, ఆదివాసీలకు అవమానాలు, హింస, హత్యలు సాధారణంగా మారాయి. మోదీకి సంబంధించిన ఈ రాజ్యాంగ విరుద్ధమైన, అన్యాయపూరితమైన నమూనానే ఇప్పుడు దేశం మొత్తం మీద అమలు చేస్తున్నారు."

**'మరింత ఆందోళనకరంగా బాధితుల జీవితాలు'**

"సుమారు 10 ఏళ్ల క్రితం ఉనా ఘటన దేశం మొత్తాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. దళిత యువకులను బహిరంగంగా దుస్తులు లేకుండా చేసి దారుణంగా కొట్టారు. ఆ సమయంలో నేను వారి కుటుంబాలకు అండగా నిలిచాను. అయితే, ఒక దశాబ్దం గడిచినా వారికి ఇంకా న్యాయం జరగకపోవడం అత్యంత దురదృష్టకరం. వారి గాయాలు ఇంకా మానలేదు. పైగా పరిస్థితి మరింత దిగజారింది. ఆ ప్రతినిధుల బృందం చెప్పే విషయాలను వింటున్నప్పుడు పరిస్థితి మెరుగుపడకపోగా, మరింత ఆందోళనకరంగా మారిందని స్పష్టమైంది." అని రాహుల్ గాంధీ అన్నారు.

**హింస, హత్యలతో భయపెడుతున్నారు : రాహుల్ గాంధీ**

"ఒక వ్యక్తిని ఎంత దారుణంగా కొట్టారంటే అతని శరీరంలో ఏకంగా 19 చోట్ల ఎముకలు విరిగిపోయాయి. మరొక వ్యక్తి సోదరుడిని కేవలం ఒక చిన్న అనుమానం లేదా కక్షతో సజీవ దహనం చేశారు. ఈ ఘటనలు కేవలం అక్కడక్కడా జరిగే నేరాలు మాత్రమే కాదు. భయం, అన్యాయంతో నిండిన దారుణ వాస్తవాన్ని ఇవి ప్రతిబింబిస్తాయి. అన్నింటికంటే అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే తమ హక్కులను డిమాండ్ చేస్తూ గళం విప్పేవారిని పద్ధతి ప్రకారం అణచివేస్తున్నారు. కొన్నిసార్లు బెదిరింపుల ద్వారా, మరికొన్నిసార్లు హింస, తరచుగా హత్యల ద్వారా భయపెడుతున్నారు." అని రాహుల్ గాంధీ అన్నారు. గిర్-సోమనాథ్ జిల్లాలోని ఉనా పట్టణానికి సమీపంలో ఉన్న మోటా సమధియాలా గ్రామంలో 2016 జూలై 11న ఘటన జరిగింది. మరో గ్రామంలో మరణించిన ఒక ఆవు కళేబరం నుంచి చర్మాన్ని తొలగిస్తుండగా నలుగురు దళిత యువకులపై దాడి జరిగింది. ఆ యువకులను కొరడాలతో కొట్టారు నిందితులు. ఆ తర్వాత పోలీసులు కూడా వారిని అక్రమంగా లాకప్‌లో బంధించి, దారుణంగా కొట్టారు.

## మాజీ కారు డ్రైవర్ కుమారుడికి టికెట్ ఇచ్చినవిజయ్



త్వరలో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ఆదివారం ప్రకటించారు తమిళగ వెట్రి కజగం(టీవీకే) పార్టీ అధినేత విజయ్. ఈ క్రమంలో తన మాజీ కారు డ్రైవర్, ప్రస్తుతం పీఏ రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్‌కు టికెట్ ఇచ్చారు. దీంతో రాజేంద్రన్, అతని కుమారుడు శబరినాథన్ వేదికపైనే కన్నీళ్లు పెట్టుకోగా, విజయ్ వారిని సముదాయించారు. ఆ సమయంలో విజయ్ కూడా కాస్త ఎమోషనల్ అయ్యారు. కాగా, శబరినాథన్‌కు విజయ్ విరుగంబాక్కం టికెట్‌ను కేటాయించారు.

**విజయ్ పాదాలను నమస్కరించిన శబరినాథన్**

విజయ్ వ్యక్తిగత సహాయకుడి (పీఏ)గా నియమితులవడానికి ముందు రాజేంద్రన్ చాలా కాలం పాటు ఆయన డ్రైవర్‌గా పనిచేశారు. అయితే విరుగంబాక్కం నుంచి టీవీకే అభ్యర్థిగా రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్ పోటీ చేస్తారని ప్రకటించారు. దీంతో రాజేంద్రన్, ఆయన కుమారుడు శబరినాథన్ ఎమోషనల్ అయ్యారు. తండ్రీకొడుకులిద్దరూ కన్నీళ్లు పెట్టుకున్నారు. భావోద్వేగంతో శబరినాథన్ విజయ్ పాదాలకు నమస్కరించి, ఆయన్ను కౌగిలించుకున్నారు. ఆ తర్వాత వెక్కి వెక్కి ఏడవడం మొదలుపెట్టారు. ఆ సమయంలో విజయ్ కూడా కాస్త భావోద్వేగానికి గురయ్యారు.

**టీవీకే అభ్యర్థుల లిస్ట్ రిలీజ్**

తమిళనాడులో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో టీవీకే అభ్యర్థుల జాబితాను పార్టీ అధ్యక్షుడు విజయ్ రిలీజ్ చేశారు. తాను రెండు చోట్ల పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నుంచి బరిలోకి దిగుతున్నట్లు వెల్లడించారు. అయితే ఈ రెండు స్థానాలనే విజయ్ ఎంచుకోవడానికి పలు కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**డీఎంకే కంచుకోటల్లో విజయ్ పోటీ**

విజయ్ పోటీ చేస్తున్న పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ ఈ రెండు నియోజకవర్గాల్లో 2021లో జరిగిన ఎన్నికల్లో డీఎంకే అభ్యర్థులు గెలిచారు. పెరంబూర్ నుంచి ఆర్‌డీ శేఖర్, తిరుచ్చి ఈస్ట్ నుంచి ఇనిగో ఎస్. ఇరుదయరాజ్ ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. కాగా తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం తిరుచిరాపల్లి జిల్లాలో ఉంది. ఇది దక్షిణ తమిళనాడులోని ఒక కీలకమైన శాసనసభ స్థానం. ఇక్కడ గణనీయమైన సంఖ్యలో మైనారిటీ ఓటర్లు ఉన్నారు. అలాగే పట్టణ ఓటర్లు అధికంగా ఉన్నారు. తిరుచ్చి ఈస్ట్‌లో వెల్లాలర్ వర్గానికి చెందిన క్రైస్తవ ఓటర్లు భారీ సంఖ్యలో ఉన్నారు. దీంతో ఈ నియోజకవర్గం ఒక ముఖ్యమైన పట్టణ ఓటర్ల కేంద్రంగా మారింది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ డీఎంకే అభ్యర్థి ఇరుదయరాజ్, ఏఐఏడీఎంకే అభ్యర్థి రాజశేఖరన్, ఎన్‌టీకే క్యాండిడేట్ కృష్ణస్వామితో తలపడనున్నారు.

**ఒక స్థానంలోనైనా గెలవాలని ప్లాన్!**

విజయ్ పోటీ చేస్తున్న రెండో స్థానం పెరంబూర్. ఈ నియోజకవర్గం చెన్నై నార్త్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. గతంలో ఈ సెగ్మెంట్‌లో డీఎంకే, అన్నాడీఎంకే గెలిచాయి. కానీ 2019 ఉప ఎన్నికల నుంచి పెరంబూర్ డీఎంకేకు కంచుకోటగా మారింది. తన తొలి ఎన్నికల పోరులో కనీసం ఒక్క స్థానంలోనైనా గెలిచే అవకాశాలను పెంచుకునే ఉద్దేశంతోనే విజయ్ బహుశా రెండు స్థానాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్‌తో సహా ఇతర నాయకులు చెన్నైలోని వివిధ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. వీటిలో చాలా వరకు డీఎంకే అత్యంత బలంగా ఉన్న స్థానాలే కావడం విశేషం. తమిళనాడులో మొత్తం 234 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అక్కడ ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం మే 10తో ముగుస్తుంది. కాగా, ఇప్పటికే తమిళనాడులోని ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. డీఎంకే అధినేత స్టాలిన్, అన్నాడీఎంకే ముఖ్య నాయకుడు ఎడప్పాడి పళనిస్వామి, టీవీకే చీఫ్ విజయ్ తదితరులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. త్వరలో కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు కూడా క్యాంపెయిన్‌లో పాల్గొననున్నారు.

# అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?

-మొదటిపేజీ తరువాయి

అని అడిగారు.

హౌస్ కమిటీ కాదు, సీబీసీఐడీ కాదు, నేరుగా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దామని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ అన్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు తాను సిద్ధమని, సీఎం సిద్ధమా? అని సూటిగా ప్రశ్నించారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటిని కాపాడేందుకు వంద అబద్ధాలు ఆడి సీఎం రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఏ పని కోసం తానెప్పుడూ పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఫోన్ చేయలేదని స్పష్టం చేశారు. పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని అందరికీ అర్థమైందని చెప్పారు. తప్పు జరిగిందని సీఎం, మైనింగ్ శాఖ మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకున్నారని తెలిపారు.

**ప్రశ్నిస్తున్నందుకే మాపై కక్షగట్టారు**

హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పగబట్టి సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తున్నందుకే కక్ష గట్టారని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఎథిక్స్ కమిటీ రిఫర్ చేయాల్సి వస్తే రేవంత్‌రెడ్డిని రిఫర్ చేయాలని ఘాటుగా విమర్శించారు.

మంత్రి అవినీతిపై సీఐడీ విచారణ చేయగలదా? హరీశ్‌రావు అనుమానం వ్యక్తం చేశారు. సీఎం, పొంగులేటి మధ్య లావాదేవీలు ఉంటాయని, భూముల్లో చెరిసగం పంచుకుంటారని ఆరోపణలు చేశారు. సభాసంఘం వేస్తే అన్నీ బయటకు వస్తాయని భయపడుతున్నారని, కోటి



ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చి బేరం కుదిరితే తొలగిస్తున్నారని మండిపడ్డారు.

**చర్యలు తీసుకోవడం లేదు**

రాఘవ కన్?స్ట్రక్షన్స్?పై చర్యలు తీసుకోవాలని మైనింగ్ డిపార్ట్?మెంట్ పీసీబీకి లేఖ రాస్తే ఎనిమిది నెలలుగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని హరీశ్?రావు ప్రశ్నించారు. నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే పొంగులేటిని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్? చేశారు. మంత్రి మీద చర్య తీసుకోలేక కాలుష్య నియంత్రణ మండలి మౌనం వహించిందని అన్నారు. ఒక్క తప్పు కప్పిపుచ్చడానికి వంద అబద్ధాలు చెప్పారని విమర్శించారు. నైతిక విలువల కమిటీకి సిఫారసు చేయాలంటే ముందు అనాగరిక భాషలో మాట్లాడిన రేవంత్ రెడ్డి పేరును సిఫారసు చేయాలన్నారు. అనర్హతా వేటు వేయాల్సి వస్తే మొదట రేవంత్ రెడ్డిపై వేటు వేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఎస్డీఎఫ్ కోసం దేశంలోనే మొట్టమొదట చట్టం తెచ్చిందే బీఆర్ఎస్ అని తెలిపారు. దేశంలో ఎవరూ ఆలోచించని దళితబంధు పథకం తెచ్చింది కేసీఆరేనని హరీశ్?రావు గుర్తు చేశారు. దళితులపై రేవంత్ రెడ్డి ప్రేమ మాటల్లో బీఆర్ఎస్ ప్రేమ చేతల్లో లేదన్నారు. దళితులపై రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తూ కపట ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్?లో ఒక్కటి కూడా అమలు చేయకుండా మోసం చేశారన్నారు.

పరిశ్రమల శాఖలోనే మైనింగ్ కూడా ఉంటుందని మంత్రులకు కూడా తెలియడం లేదని ఎద్దేవా చేశారు. అవినీతి జరిగిందని సీఎం, మంత్రి అంటే డిప్యూటీ సీఎం మాత్రం వాస్తవమో కాదో అంటున్నారని అన్నారు. కేటీఆర్, హరీశ్ రావు లేఖ రాస్తే విచారణ రాసేందుకు సిద్ధమని సీఎం అన్నారని, 19 కుంభకోణాలపై విచారణ చేయాలని సీఎంకు లేఖ రాసినట్లు తెలిపారు.

"అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?. నా బావమరిది, తమ్ముడిపై సీఎం ఆరోపణలు చేశారు. సీఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. నా బావమరిది, తమ్ముడిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధం. సీఎం తమ్ముడు, బావమరిదిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమా?. హౌస్ కమిటీ కాదు. సీబీసీఐడీ కాదు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దాం. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు నేను సిద్ధం. సీఎం సిద్ధమా?"– హరీశ్‌రావు, మాజీ మంత్రి

# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్

-మొదటిపేజీ తరువాయి

సునీతాలక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజయుడు, కె.పి.వివేకానంద్, అనిల్‌జాదవ్, కోవ లక్ష్మిలపై సస్పెన్షన్ వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అదే విధంగా సీనియర్ శాసనసభ్యుడు, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని బెదిరించే ధోరణిలో అసభ్యంగా సైగలు చేశారంటూ హుజూరాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డిపైనా చర్యలకు తీర్మానించారు. కౌశిక్‌రెడ్డి వ్యవహారాన్ని విచారణ చేయాలని నైతిక కమిటీకి సిఫారసు చేశారు.

**ఆయన ప్రవర్తనను కేటీఆర్, హరీశ్ సమర్థిస్తారా?**

ప్రజాజీవితంలో నుంచి వచ్చిన కడియం శ్రీహరి కేసీఆర్‌కు సరిసమానమైన ప్రజాప్రతినిధి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కడియం శ్రీహరి నిజాయితీ, నిబద్ధతను ఈ దేశంలోనే ఎవరూ ప్రశ్నించలేరని తెలిపారు. ఆయన పట్ల కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను కేటీఆర్, హరీశ్‌రావు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. ఈ విధానాన్ని ఇక్కడే నిలువరించాలని అభిప్రాయపడ్డారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను ఇప్పుడు సభ క్షమిస్తే భవిష్యత్‌లో సభలో కత్తిపోట్లు, కుస్తీలపోటీ జరగాల్సిన పరిస్థితి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు చర్చలో పాల్గొని సహకరిస్తే వారిని సభలో కొనసాగించండి లేదంటే, సభ వ్యవహారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వారిని సభ నుంచి రెండురోజులు సస్పెండ్ చేయండి అని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పాలనలో దొరలకే పాలన పగ్గాలు కట్టబెట్టారన్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్?ఎస్? పార్టీ ఎమ్మెల్యేలు దళిత వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని మండిపడ్డారు. దళితుడు ఆర్థిక మంత్రి, ఉపముఖ్యమంత్రిగా ఉండవద్దని వారి ఆలోచన ఉందన్న ఆయన రాజ్యాలు ఏలడం వారి హక్కు అంట చేపలు, గొర్రెలు పెంచడం మా హక్కు అనే విధంగా వారు ప్రవర్తిస్తున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై నినాదాలు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

**ఆధారాలుంటే సీబీసీఐడీకి ఇవ్వండి**

వివక్షతో కులాన్ని అవమానిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీలో గెలిచిన వారిని బీఆర్?ఎస్



మంత్రులను చేసిందని గుర్తుచేశారు. పార్టీ ఫిరాయించినవారు, ఇవాళ నినాదాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తీసుకుని మంత్రులను చేశారన్నారు. పార్టీ ఫిరాయించిన వారే మంత్రి సీతక్కను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. దుష్టసంప్రదాయానికి పునాది వేసిందే బీఆర్ఎస్? పార్టీ అని జాతిపితలమని వారికి వారే సర్టిఫికెట్లు ఇచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డినా, తన కుటుంబసభ్యులైన అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు ఉంటే సీబీసీఐడీ ముందుపెట్టండని సవాల్? విసిరారు.

**ఏ పార్టీ వారో చెప్పాలని అడిగారు**

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పొంగులేటి అంశంపై సభాసంఘం వేయాలని తాము డిమాండ్ చేస్తే ఆ అంశాన్ని వదిలేసి సీఎం కులాల ప్రస్తావన తీసుకువచ్చారని తెలిపారు. కడియం, దానం ఏ పార్టీ సభ్యులని వారికి మాట్లాడే అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు. వారు ఏ పార్టీ వాళ్లో చెప్పాలని మాత్రమే కౌశిక్‌రెడ్డి అడిగారని అన్నారు. ఈ ప్రభుత్వంలో అసెంబ్లీలో ఏ కమిటీలు లేవని పేర్కొన్నారు.

"ప్రజాజీవితంలో నుంచి వచ్చిన కడియం శ్రీహరి కేసీఆర్‌కు సరిసమానమైన ప్రజాప్రతినిధి. ఆయన పట్ల కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను కేటీఆర్, హరీశ్‌రావు సమర్థిస్తారా? కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను ఇప్పుడు సభ క్షమిస్తే భవిష్యత్‌లో సభలో కత్తిపోట్లు, కుస్తీలపోటీ జరగాల్సిన పరిస్థితి వస్తుంది" – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

# ఈ 19 కుంభకోణాలపై విచారణ జరిపించాలి

-మొదటిపేజీ తరువాయి

ఎదుర్కొంటున్న మంత్రులతో సహా ఇతర ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం సభ్యులు డిమాండ్ చేశారు. అవినీతి, కుంభకోణాలపై లేఖ రాస్తే విచారణ జరుపుతామని శాసనసభలో స్వయంగా సీఎం ప్రకటించారని, కాంగ్రెస్ పాలనలో జరిగిన కుంభకోణాల వివరాలు అందిస్తున్నామని ఆ లేఖతో పేర్కొన్నారు. మాటపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ కుంభకోణాలపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్ విచారణ కోరుతున్న 19 అంశాలు ఇవే :**

సివిల్ సప్లై స్కామ్
అమృత్ టెండర్ల స్కామ్
కేఎల్ఎస్ఆర్ స్కామ్
నైనీ కోల్ బ్లాక్ -- సింగరేణి స్కామ్
సింగరేణి ఓబీ స్కామ్
సోలార్ పవర్ స్కామ్
ఎన్టీపీసీ థర్మల్ పవర్ స్కామ్
హెచ్‌సీయూ భూముల స్కామ్
లగచర్ల ల్యాండ్ స్కామ్
కోటి ఎకరాల భూమి నిషేధిత జాబితా స్కామ్
ఎక్సైజ్ మైక్రో బ్రూవరీ స్కామ్
హామ్ రోడ్స్ స్కామ్
టీడీఆర్ స్కామ్
యంగ్ ఇండియా స్కూల్స్ స్కామ్
ఫోర్త్ సిటీ స్కామ్
హిల్ టీపీ స్కామ్
అక్రమ మైనింగ్ స్కామ్
డెక్కన్ సిమెంట్స్ స్కామ్
మంచి రేవుల దేవాదాయ భూముల కుంభకోణం

**సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి**



అంతకుముందు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంపై సభా సంఘం వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. ఆ పార్టీ నేతలు హరీశ్?రావు, కేటీఆర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. శాసనసభ సమావేశాలకు వెళ్తూ ప్లకార్డులు ప్రదర్శించి ఆందోళనకు దిగారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై ఆధారాలతో సహా బయట పెట్టామని, అవినీతి మంత్రిపై హౌస్ కమిటీ వెయ్యాలని, అవసరమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన ఇతర సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై ఎందుకు అలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పుచేయకపోతే భయమెందుకని నిలదీశారు. ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూసి, దిగి రాకపోతే గవర్నర్?ను కలిసి చర్యలు తీసుకోవాలని అడుగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కుటుంబాన్ని ఎందుకు కాపాడాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. మెట్రో భూముల అంశంపై ప్రభుత్వ చర్యలను కేటీఆర్ తప్పుబట్టారు. కాంగ్రెస్ అడ్డగోలు పాలనపై బీజేపీ మద్దతు ఇస్తున్నట్లు ఉందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## కన్నవారికి అండగా కొత్త చట్టం

-మొదటిపేజీ తరువాయి

జువైనల్ చట్టం, విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం ఇలా ఎన్నో చట్టాలు తెచ్చామని, వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించకుండా ఇవ్వాలని ఉందని, కేంద్ర చట్టం ప్రకారం రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదని తెలిపారు.

**ఈ బిల్లుకు అందరూ మద్దతు ఇవ్వాలి**

సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారని, ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అత్తింటికి వెళ్లిన ఆడపిల్లలు తల్లిదండ్రుల బాగోగులు చూడలేని పరిస్థితులు ఉన్నాయని, తాము తెచ్చిన చట్టం ప్రభుత్వ ఉద్యోగులకే కాదని, ప్రజా ప్రతినిధులకు కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను చూసుకోలేనోడు – సమాజంలో బతకడానికి వీల్లేదని అన్నారు. సామాజిక బాధ్యతగా ఈ చట్టాన్ని తీసుకువచ్చామని, అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. సీఎం ప్రసంగం అనంతరం తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

"పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రులను పట్టించుకోవట్లేదు వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే చట్టం తీసుకొచ్చాం. మనదేశంలో బాలలు, వృద్ధులు, వికలాంగుల కోసం అనేక చట్టాలు ఉన్నాయి. జువైనల్ చట్టం, విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం ఇలా ఎన్నో చట్టాలు తెచ్చాం. వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చింది. కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించకుండా ఇవ్వాలని ఉంది. కేంద్ర చట్టం ప్రకారం రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదు. మేం తెచ్చిన చట్టం ప్రభుత్వ ఉద్యోగులకే కాదు. ప్రజా ప్రతినిధులకు కూడా వర్తిస్తుంది. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించాలి. తల్లిదండ్రులను చూసుకోలేనోడు సమాజంలో బతకడానికి వీల్లేదు. సామాజిక బాధ్యతగా ఈ చట్టాన్ని తీసుకువచ్చాం, అందరూ మద్దతు ఇవ్వాలి"

**ఉద్యోగుల వేతనంలో నెలకు 15 శాతం**

ఈ బిల్లు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థల సిబ్బంది, అలాగే ప్రైవేట్ సంస్థల్లో పని చేసే ఉద్యోగులు ఇందులోకి వస్తారు. తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో నెలకు 15 శాతం లేదా గరిష్ఠంగా రూ.10,000 వరకు ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. ఇది నేరుగా అధికారుల ఆదేశాల మేరకు అమలు అవుతుంది. ఇది కేవలం శిక్షాత్మక చర్య కాకుండా బాధ్యతను గుర్తు చేసే ఒక సామాజిక చర్యగా ప్రభుత్వం భావిస్తోంది.

# కిషన్‌రెడ్డికి చెప్పిన తర్వాత మాకు సలహాలు ఇవ్వండి

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. బీజేపీ చేసిన విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో సూచనలు ఇచ్చి పారిపోవడం బీజేపీ సభ్యులకు అలవాటుగా మారిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై 48 గంటల్లోగా విచారణ చేస్తారని సీబీఐకి అప్పగిస్తే ఇంకా చర్యలు లేవన్నారు. ఇన్నినెలలవుతున్నా విచారణ ఇంకా ముందుకుపోలేదన్నారు. వెంకటరమణా రెడ్డి సలహాలు ఇచ్చే ముందు కేంద్రం చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. పారదర్శకత కోసమే తాము ఈ కేసును సీబీఐకి అప్పగించామని ఆయన చెప్పారు.

**కిషన్?రెడ్డికి చెప్పే ధైర్యం వెంకటరమణారెడ్డికి లేదా**

ఇక్కడ చర్యలు తీసుకునేట్లు చూసిన తర్వాతనే వెంకట రమణారెడ్డి సలహా ఇవ్వాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పారదర్శకత కోసమే తాము కేసును సీబీఐకి అప్పగించామన్నారు. కేంద్రం చర్యలు తీసుకునేలా వెంకటరమణారెడ్డి సభలో సలహా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని చేసిన భూ దోపిడీ అక్రమాలపై హౌస్ కమిటీ వేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. హరీశ్‌రావు బంధువులు ఓ కంపెనీని బెదిరించి భూములను లాక్కున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కిషన్‌రెడ్డికి చెప్పి కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరిపించలేరా అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి చెప్పే ధైర్యం వెంకటరమణారెడ్డికి లేదా అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

**పారిపోయే గుణం బీజేపీ సభ్యులకు లేదు**

సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి స్పందించారు. సభలో సూచన ఇచ్చిపారిపోయే గుణం బీజేపీ సభ్యులకు లేదని స్పష్టం చేశారు. 12 ఏళ్ల మైనింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం హౌస్‌కమిటీ వేస్తారని భావిస్తున్నానని వెంకటరమణారెడ్డి తెలిపారు. కమిటీ వేయకపోవడం వల్లే బీఆర్?ఎస్ సభ్యులు ఆందోళన చేస్తున్నారన్నారు. దానివల్ల సభ ఇలాగే జరగుతుందని మీరు(అధికార పార్టీ) బిల్లులు పాస్ చేసుకుంటారని వివరించారు.

**సభలో బీఆర్ఎస్ ఆందోళన**

సమావేశాలకు హాజరైన బీఆర్ఎస్ సభ్యులు రాఘవ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంపై సభా సంఘం వేయాలని నినాదాలు చేశారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంపై మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి డిమాండ్ చేస్తున్నారు. పోడియం వైపు వెళ్లేందుకు హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల యత్నంచగా మార్షల్స్ అడ్డుకున్నారు.

"రాఘవ కన్‌స్ట్రక్షన్ విషయంలో 2025 లో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని మైనింగ్ శాఖ పన్నులు రాబట్టుకుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకున్నాం. ఇంత పారదర్శకంగా మేం తీసుకున్న చర్యలను అభినందిస్తే మా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేసేవారు. మా ప్రభుత్వం ఇచ్చిన నోటీసును తీసుకొచ్చి వాళ్లేదో కనిపెట్టినట్లు మాట్లాడుతున్నారు. దానిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నారు. వాళ్ల ప్రభుత్వంలో మూడు హౌస్ కమిటీలు వేసి బ్లాక్ మెయిల్ చేసి ఆస్తులు గుంజుకున్నారు. వారిలా హౌస్ కమిటీ వేసి రాజకీయ లబ్ది పొందాలని మేం చూడలేదు. అందుకే పదేళ్లనుంచి ఇప్పటి వరకు జరిగిన ఖనిజ సంపద దోపిడీ, అక్రమ మైనింగ్ పై సీబీసీఐడీ విచారణకు ఆదేశించాం

# 31నే గణపతి లొంగుబాటు

**వరంగల్ :** మావోయిస్టు అగ్రనేత గణపతి త్వరలో లొంగిపోనున్నట్లు గత కొంత కాలంగా ప్రచారం జరుగుతుంది. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ నేపాల్ లో ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం. అయితే ఇటీవల కాలంలో ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన తర్వాత వందల సంఖ్యలో మావోయిస్టు నేతలు హతమయ్యారు. అనేక మంది అగ్ర నేతలు, తమ అనుచరులు, ఆయుధాలతో సహా లొంగిపోయారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులకు లొంగుబాటు కోసం విధించిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. అంటే ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉంది.అయితే ఇప్పటి వరకూ లొంగిపోయిన అగ్రనేతలు చాలా వరకూ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారికి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం ముందు?కు వచ్చింది. అయితే మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత రామన్న అలియాస్ గణపతి అలియాస్ లక్ష్మణరావు ఈ నెల 31వ తేదీన లొంగిపోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు తెలంగాణ పోలీసులకు ముందుగానే గణపతి ససమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఆయనపై కోట్ల రూపాయల రివార్డు ఉంది. పలు కీలక కేసుల్లో నిందితుడిగా ఉన్న గణపతి లొంగితే మావోయిస్టు పార్టీ దాదాపుగా తుడిచిపెట్టుకు పోయినట్లేనని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువు ఈ నెలాఖరుతో ముగియనుండటంతో గణపతి నేరుగా నేపాల్ నుంచి హైదరాబాద్ కు చేరుకుని తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇప్పటికీ ఒడిశా, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహిస్తుంది. సాయుధ బలగాలు జల్లెడ పడుతూనే ఉన్నాయి. ఈ నాలుగు రోజుల్లో ఎన్ కౌంటర్లతో పాటు లొంగుబాట్లు కూడా ఉంటాయని చెబుతున్నారు. మిసిర్ బిస్రా అలియాస్ భాస్కర్ ఝార్ఖండ్ లో ఉన్నారని గుర్తించిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వ వరా ల నుంచి అందుతున్న సమాచారమ మేరకు గణపతి లొంగిపోయేందుకు తన అంగీకారాన్ని తెలిపినట్లు చెబుతున్నారు.

## సంపాదకీయం

# భారత్‌కు ఫుల్ ఎనర్జీ

గల్ఫ్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన కొరత ప్రపంచ మార్కెట్లను అతలాకుతలం చేసింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. చమురు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ కొరత ఏర్పడింది. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. మరోవైపు భారత్‌లో చమురు కొరత లేకపోయినా ఎల్పీజీ కొరత ఏర్పడింది. దీంతో కేంద్రం గృహ, కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచింది. అయినా ఎల్పీజీ సరిపడా లేకపోవడంతో కమర్షియల్ సరఫరా నిలిపివేసింది. తాజాగా ఐదు రోజుల యుద్ధ విమరణ, భారత్ ఇరాన్‌తో జరిపిన చర్చలు, ఇరుదేశాల దౌత్య సంబంధాలతో హార్ముజ్‌లో చిక్కుకున్న భారత నౌకలు భారత్‌కు వస్తున్నాయి. ఈ క్రమంలో భయాలను పటాపంచలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాబోయే 60 రోజులకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి లోటు ఉండదని, వంటగ్యాస్ (ఎల్పీజీ) సరఫరా కూడా యథావిధిగా సాగుతుందని స్పష్టం చేసింది.కేంద్ర పెట్రోలియం శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశంలోని ప్రతీ పౌరుడి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వచ్చే 60 రోజులకు సరిపడా స్టాక్ సిద్ధంగా ఉంది. తర్వాతి రెండు నెలలకు అవసరమైన ముడిచమురు దేశానికి చేరుతోంది. హార్ముజ్ జలసంధి మూతపడినా, ఇతర మార్గాల ద్వారా 70% క్రూడాయిల్ సరఫరా కొనసాగుతోంది. అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, ఇతర దేశాల నుంచి 8 లక్షల టన్నుల ఎల్పీజీ దిగుమతికి ఏర్పాట్లు జరిగాయి. వచ్చే నెల రోజుల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.ఇరాన్ యుద్ధం కారణంగా హార్ముజ్ జలసంధి వద్ద ప్రతికూల పరిస్థితులు ఉన్నా, భారత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న 41కి పైగా దేశాల నుంచి క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంటోంది. ఇంతకు ముందు హార్ముజ్ ద్వారా వచ్చిన దానికంటే ఎక్కువ ముడిచమురు ఇప్పుడు ఇతర మార్గాల్లో వస్తోంది. దేశంలోని అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) వందశాతం కన్నా ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి.గ్యాస్ కొరత వస్తుందనే భయంతో ప్రజలు ముందే బుక్ చేసుకోవడం వల్ల తలెత్తింది. గత కొన్ని రోజులుగా డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలిక ఆలస్యం జరిగినా, సరఫరా వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేస్తోంది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ధ్రువీకరించింద భారత్ ఇంధన భద్రత కోసం 85 శాతం క్రూడ్ ఆయిల్ దిగుమతిని 41కిపైగా దేశాల నుంచి కొనసాగిస్తోంది. రిఫైనరీలన్నీ వందశాతానికిపైగా సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. మరోవైపు 8 లక్షల టన్నుల ఎల్పీజీ అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా నుంచి వస్తోంది. దీంతో పెట్రోల్ 60 రోజులకు, డీజిల్ 90 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి.ప్రపంచంలో ఏం జరిగినా భారత ఇంధన భద్రతకు లోటు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పశ్చిమాసియా యుద్ధ కారణంగా ఇంధన సంక్షోబం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకతోపాటు భారత్ కూడా ఇబ్బంది పడుతోంది. ఎల్పీజీ, సీఎన్జీ, ఎల్ఎన్జీ ఇబ్బందలు తలెత్తాయి. ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసివేయడంతో చమురు రవాణా ఆగిపోయింది. భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ సంధి గుండానే వస్తుంది. యుద్ధం ఇంకా పెరిగి జలసంధి పూర్తిగా మూసివేస్తే చమురు రవాణా పూర్తిగా నిలిచిపోతుంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్లాన్ బి సిద్ధం చేస్తోంది.ఏప్రిల్ నెలకు 6 కోట్ల బ్యారెళ్ల ముడి చమురును రష్యా నుంచి దిగుమతి చేస్తూ భారత్ కొత్త ఒప్పందాలు ఖరారు. అమెరికా మినహాయింపుతో (30 రోజులు) తక్కువ ధరలకు సరఫరా భద్రపరుస్తోంది, ఇది దేశ ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. దేశంలో 33 లక్షల టన్నులు పైగా చమురు, మార్కెటింగ్ కంపెనీలతో కలిపి 74 రోజుల అవసరానికి సరిపోయే స్టాక్ సిద్ధంగా ఉంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది33 కోట్ల కుటుంబాలకు వంటగ్యాస్ అందేలా దేశీయ ఉత్పత్తి 25 శాతం పెంచారు. హోటళ్లు మూతలు, అధిక కొనుగోళ్లకు ప్రజలు ఆందోళన చెందకుండా పర్యవేక్షణ పెంచారు. చమురు దిగుమతి చేసుకునే దేశాల సంఖ్యను కూడా 27 నుంచి 41 దేశాలకు విస్తరించింది. సౌదీ, యూఏఈ పైప్‌లైన్లు, అమెరికా మార్గాలు ప్రత్యామ్నాయాలుగా పనిచేస్తున్నాయి. పీఎన్జీ విస్తరణకు ఆదేశాలు జారీ చేసింది.ప్లాన్ బీ వల్ల ఇంధన ధరలు అదుపులో ఉంటాయి. ఆర్థిక స్థిరత్వం కాపాడుకుంటుంది. రష్యా ఆధారం పెరగడం అమెరికా సంబంధాలకు సవాల్. కానీ, దౌత్య నైపుణ్యంతో భారత్ భద్రత పటిష్టం అవుతోంది. భవిష్యత్తులో వైవిధ్యీకరణ దీర్ఘకాల రక్షణగా మారుతుంది. వ్యూహాత్మక నిల్వలు, వైవిధ్యీకృత దిగుమతి మార్గాలు, పూర్తి సామర్థ్యంతో నడుస్తున్న రిఫైనరీలు దేశాన్ని ఇంధన సంక్షోభం నుంచి కాపాడుతున్నాయి. ప్రజలు ధైర్యంగా ఉండి, పుకార్లకు భయపడకుండా సాధారణ వినియోగం కొనసాగించాలి.

# నాటకానికి పునర్వైభవం తేవాలి

నాటకం అనేది ఒక శ్రవణ సహిత దృశ్య రూపకం. జానపద కళలు విలసిల్లు తున్న రోజులలో, రాజుల పరిపాలనా కాలంలో ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. రంగస్థలం వినోదాన్ని కలిగించేదే కాకుండా, వివిధ సంస్కృ తుల్నీ, జాతుల్నీ, మనుషుల్నీ ఒకటిగా కలిపే ప్రక్రియ. అక్కడే మనం ఆనందిస్తాం; దుఃఖం లోకి నెట్టబడతాం; ఆలోచనలకి అంకురార్పణ చేస్తాం; స్ఫూర్తి చెందుతాం. ఇదీ రంగస్థల గొప్పతనం. నాటకం సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను చిందు భాగవతం, యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట అనీ పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువ ప్రచారంలోకి తెచ్చినవారు కూచిపూడి భాగవతులు. తెలుగు నాటకరంగ చరిత్ర, తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ్య తన భారత అవతారికలో రసాన్విత కావ్య నాటకముల్ పెక్కుజూచితి అనడాన్ని బట్టి, నన్నయ కాలానికి నాటక ప్రదర్శనలుండేవని తెలుస్తున్నది. తెలుగు దేశంలో ఆధునిక నాటక రచనలకు తెర తీసింది నాటి ఉపాధ్యాయులు, ప్రధానంగా పండితులైన కోరాడ రామచంద్ర శాస్త్రి, కొక్కొండ వెంకటరత్నం పంతులు, పరవస్తు వెంకట రంగాచార్యులు, వావిలాల వాసుదేవశాస్త్రి తదితరులు. కందుకూరి వీరేశలింగం, కొండుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమ కవి, వడ్డాది సుబ్బారాయుడు ఆధు నిక తెలుగు నాటక ప్రదర్శనారంభ విషయంలో ప్రథములు. ఆధునిక నాటక రచన 1860 ప్రాంతాల్లో ఆరంభం కాగా నాటక ప్రదర్శన మాత్రం 1880లో ప్రారంభమయ్యింది. ఆధునిక కాలంలో వెలువడిన తొలి తెలుగు నాటకం 1860 ప్రాంతాల్లో కోరాడ రామచంద్ర శాస్త్రిచే సంస్కృతంలో నుంచి నాటక లక్షణాలను అనుసరించి తెలుగులో వెలువడిన స్వతంత్ర రచన 'మంజరీ మధుకరీయం'. "ఆంధ్రా జాన్సన్ 'గా సుప్రసిద్ధు లైన కొక్కొండ వెంకటరత్నం పంతులు 1871 లో వారణాశి ధర్మసూరి సంస్కృతంలో రచించిన 'నరకాసుర విజయం' అనే వ్యాయోగమును ఆంధ్రీకరించాడు. పరవస్తు వెంకట రంగాచార్యులు 1872 ప్రాంతాల్లో కాళిదాసు రచించిన 'అభిజ్ఞాన శాకుంతలము' ను ఆంధ్రీకరించడం జరిగింది. వావిలాల వాసుదేవశాస్త్రి ఆంగ్ల నాటక ఆంధ్రీకరణ ద్వారా జూలియస్ సీజర్ నాటకాన్ని 'సీజరు చరిత్రము' అను పేరుతో 1874 లో ఆసాంతం తేటగీతిలో రాశాడు. ఆధునిక నాటక రచనకు ఆద్యులు వారైతే, ఆధునిక నాటక ప్రదర్శన ఆరంభ దశకు కందుకూరి వీరేశలింగం పంతులు, కొండుభొట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమ కవి, వడ్డాది సుబ్బారాయుడులు రూపకర్తలు. వీరేశ లింగం సంభాషణ రూపాన 'బ్రాహ్మ వివాహం' అను ప్రహసనమును తన 'హాస్య సంజీవని' అను పత్రికలో రచించగా, అనంతరం 'వ్యవహార ధర్మబోధిని' వ్యావహారిక భాషలో రచించి, ప్రదర్శన భాగ్యం కలిగించిన తొలి తెలుగు నాటకమిది. 1880 లో వీరేశలింగం నాటక సమాజాన్ని స్థాపించి 'రత్నావళి', 'చమత్కార రత్నావళి' అను రెండు నాటకాలను ప్రదర్శించాడు. తెలుగు నాట తొలి నాటక సమాజాన్ని స్థాపించిన ఘనత వీరేశలింగందే. ఆయన స్వతంత్ర రచన అయిన 'వ్యవహార ధర్మబోధిని' సంస్కృత నాటక అనువాద మైన 'రత్నావళి', ఆంగ్ల నాటక అనుసరణ అయిన 'చమత్కార రత్నావళి' ప్రదర్శన భాగ్యం పొందిన తొలి తెలుగు నాటకాలు. ఇది 1880లో జరిగింది. అందుచేత 1980వ సంవత్సరం తెలుగు నాటకరంగ శతజయంతి సంవత్సరం అయింది. తెలుగు నాటకాలలో పద్య పఠనమును (ఈనాడు వలె గానం కాదు) ప్రవేశ పెట్టినది వడ్డాది సుబ్బారాయుడు. ఆయన నాటకాలలో ప్రసిద్ధమై, 'వేణీ సంహారము'. తెలుగులో గద్య, పద్యాత్మకం కాగా, పద్యాలని రంగస్థలం మీద పఠించేవారు. 1884?86 మధ్య నాదెళ్ళ పురుషోత్తమ కవి 32 హిందూస్తానీ నాటకాలు రచించాడు. వీటిని 15 ఏళ్ళపాటు అనేక పట్టణాలలో విజయవంతంగా ప్రదర్శించారు. పాటలు పాడుట అయన ప్రవేశ పెట్టిన కొత్త అంశం. ధర్మవరం రామకృష్ణమాచార్యులు తన తొలి తెలుగు నాటకమైన 'చిత్రనళీయం'ను బళ్ళారిలో 1887 జనవరి 29న విజయ వంతంగా ప్రదర్శిం చారు. 'సారంగధర' తెలుగులోని తొలి స్వతంత్ర విషాద రూపకం. ప్రాచ్యపాశ్చాత్య సిద్ధాంతాలను సమన్వయించడంలో ప్రథము లైనందునే 'ఆంధ్ర నాటక పితామహ' అని బిరుదునిచ్చి సత్కరించారు. చిలకమర్తి లక్ష్మీనర సింహం 1989లో నాటక రచన ఆరంభం చేయగా, అయన నాటకాలలో 'గయోపాఖ్యా నం' సుప్రసిద్ధమైనది. 1891లో వెంకటరాయశాస్త్రి రచించిన 'ప్రతాప రుద్రీయం' బహుళ ఖ్యాతి నొందింది. 1887లో గురజాడ అప్పారావు 'కన్యాశుల్కం' వ్యావహారిక భాషలో రచించబడ్డ అత్యుత్తమైన నాటకం. 1892 ఆగస్టులో విజయనగరం లోని జగన్నాథ విలాసినీ నాటక సమాజం వారు దీనిని ప్రథమంగా విజయవంతంగా ప్రదర్శించారు. వ్యావహారిక భాషలో ఓ కొత్త మలుపు తెచ్చిన నాటకమిది. '1894 ప్రాంతాల నుంచి వివిధ నాటక రచనలు చేసినవారు కోలాచలం శ్రీని వాసరావు. అధికంగా చారిత్రక నాటకాలు రచించడం చేత 'చారిత్రక నాటక పితామహుడు'గా పేరొందారు.ఆయన నాటకాలకు తెలుగుదేశ మంతటా విశేష ప్రాచుర్యం తెచ్చినవారు కోలాచలం మేనల్లుడైన బళ్ళారి రాఘవ. పానుగంటి లక్ష్మీ నరసింహారావు రచించిన తొలి నాటకం 'నర్మదా పురుకుత్సీ యం' 1900లో ప్రకటితమైంది. ఆయన నాటకాలలో 'రాధాకృష్ణ', 'పాదుకా పట్టాభిషేకం', 'కంఠాభరణం' ప్రసిద్ధమైనవి. 1900 నాటికి తెలుగు నాటక రచన, ప్రదర్శన వ్యాసంగాలు తెలుగు దేశంలోని అన్ని ప్రాం తాలకూ వ్యాపిం చాయి. 1906?20 మధ్య కాలంలో బయల్దే రిన 'హరిశ్చంద్ర' నాటకాలు 13. 'సారంగ ధర 8. ఇంకా అనేక ఇతర నాటకాలు, నాటకాలలో పద్యాలకు, పాటలకు విలువ హెచ్చిన కాలమిది. ఈ కాలంలోని ముఖ్య విశేషం తెలుగు దేశంలో వ్యాపార నాటక రంగం విజృంభించడం గమనార్హం. 1913 ప్రాంతాల్లో కృష్ణా మండలంలో నాటక పోటీలు ప్రారంభమై దేశ మంతటా వ్యాపించాయి. నాటక ప్రదర్శన అత్యంత ఖర్చుతో కూడినదిగా మారింది. ఇక ప్రస్తుతం రంగస్థలానికి కావల్సిన సౌకర్యాలు సరైన థియేటర్లు లేవు. ప్రత్యేక హాల్ లేక, ఎక్కడో ఏదో హాలులో నాటకం వేయ్యాల్సిన పరిస్థితులు. అతి ముఖ్యమైన మైకులూ, స్పీకర్ సిస్టంలూ ఉండవు. ఉన్నా సరిగా పనిచేయవు. మైకులు మొరాయించని నాటకం ఉండదూ అంటే అతిశయోక్తి కాదు. సినిమాల్లో నటన ముక్కలు ముక్కలుగా చిత్రీకరించ బడుతుంది. నాటకంలో ఏకబిగిన మొత్తం సన్నివేశంలో నిమగ్నమై నటించాలి. అది చాలా కష్టం. నాటకాలు వేసిన వాళ్ళు సినిమాల్లో రాణిస్తారేమో కానీ, సినిమా నటులు నాటకాల్లో రాణించడం అంత సులభం కాదు. ఇది వరకు తెలుగు సినిమా నటుల్లో అధికులు నాటక రంగం నుండి వచ్చిన వారే అన్న విషయం గుర్తుంచు కోవాలి. ఏటా నంది నాటకాలు పేరుతో కొన్ని నాటకాలు వేయించి ప్రభుత్వమూ చేతులు దులిపేసు కుంటున్నది. ప్రభుత్వాలు చొరవ తీసుకుని, నాటక సంస్థలకు చేయూత అందించి, ప్రోత్సహిస్తే తప్ప మినుకు మినుకుమంటూ ఆరిపోవడానికి సిద్ధంగా ఉన్న నాటకరంగం బతికి బట్టకట్టడం కష్టం. ఈ విషయాన్ని ప్రభుత్వాలు ఇకనైనా గ్రహించకపోతే చరమాంకంలో ఉన్న నాటక రంగం తెర మరుగుకాక తప్పని స్థితి నెలకొంది.

# నక్సలిజం ముగిసిన అధ్యాయమేనా?

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నక్సల్స్ రహిత భారతదేశం గడువు మార్చి 31తో ముగుస్తుంది. కేంద్ర ప్రభుత్వం నక్సల్స్‌కు పెట్టిన డెడ్‌లైన్ మరో రెండు రోజులే మిగిలి ఉన్నది. ఆరు దశాబ్దాల క్రితం ఆరంభమై 22 రాష్ట్రాలకు విస్తరించి రోజూ ఎక్కడో చోట ఉద్యమ ఆనవాళ్లు ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా నక్సల్బరీ సమీపంలోని బెంగాయిజోట్ గ్రామంలో 1967లో 25 మేన జరిగిన భూఉద్యమ పోరాటంలో జరిగిన పోలీస్ కాల్పుల్లో తొమ్మిది మంది కార్మికులు, ఇద్దరు పిల్లలు మరణించడంతో నక్సలిజం మొదలైంది. అలా భూపోరాటం, సగటు మనిషికి కూడు, గూడు, గుడ్డ, గుప్పెడు న్యాయం నినాదంతో జనంలోకి వెళ్లింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థ 1975 వరకు వేళ్లూనుకునే ఉన్నది. దొరలు, భూస్వాములు పటేల్, పట్వారీ వ్యవస్థల దోపిడీ విధానాల వల్ల ప్రజలు ఆర్థిక, మానసిక, శారీరక అసమానతలకు గురవుతున్న రోజులవి. అదే సమయంలో 1967లో పశ్చిమ బెంగాల్‌లో చారు మజుందార్, కానూ సన్యాల్ సీపీఎం నుంచి విడిపోయి నక్సల్‌బరి నుంచి ఉద్యమం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో సీపీఎం నాయకులు దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి, కొల్లా వెంకటయ్య తదితరులు నక్సలైట్ ఉద్యమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తరింపజేశారు.1969లో జరిగిన శ్రీకాకుళం గిరిజన రైతాంగ ఉద్యమం తెలంగాణపై తీవ్ర ప్రభావం చూపింది. 1969లో జరిగిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తి సమర్థించారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులను కాల్చి చంపింది.తెలంగాణ పర్యాటకం తెలంగాణ ఉద్యమంలో చెన్నారెడ్డి నాయకత్వ వైఫల్యంతో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహంతో ఉన్న తెలంగాణ యువత విప్లవోద్యమాలవైపు ఆకర్షితమైంది. 1969–70 నుంచే తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తి, డాక్టర్ కొల్లూరి చిరంజీవి, ముప్పాల లక్ష్మణరావు (గణపతి) సీపీఐ-ఎంఎల్ పార్టీ ద్వారా రిక్రూట్‌మెంట్ ప్రారంభిచారు, తెలంగాణలో విద్యార్థులు అధిక సంఖ్యలో నక్సలైట్లుగా మారడానికి వరవరరావు, గద్దర్‌తోపాటు విప్లవ రచయితల సంఘం ప్రచురణలు, గేయాలు, విప్లవ సాహిత్యం, సాంస్కృతిక ప్రదర్శనలు యువతను ప్రేరేపించాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జార్జిరెడ్డి హత్యానంతరం 1973–74లో విద్యార్థులు పీడీఎస్‌యూ పేరుతో సంఘటితమై ఉద్యమాలు రూపొందించారు. కొండపల్లి సీతారామయ్య, మల్లోజుల కోటేశ్వరరావు, నల్లా ఆదిరెడ్డి, శనిగరం వెంకటేశ్వర్లు (సాహూ), సూరపరెడ్డి జనార్దన్, నారదాసు లక్ష్మణరావు, అల్లం నారాయణ, అల్లం వీరయ్య, బీ విజయకుమార్ తదితరులు 1974 అక్టోబర్ 13న రాడికల్ విద్యార్థి విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ పేరును ప్రజాకవి శ్రీశ్రీ ఖరారు చేశారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో రాడికల్ విద్యార్థి సంఘాల ద్వారానే విప్లవ ఉద్యమాల పోరు జరిగింది. 1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 21 వరకు ఇందిరాగాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించింది. ఆ కాలంలో వందలాది మంది యువకులను పోలీసులు కాల్చి చంపారు, వేలాదిమంది యువకులు జైళ్ల పాలయ్యారు. వరంగల్ ఆర్ఈసీ కాలేజీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఆర్ఎస్‌యూ నాయకుడు సూరపనేని జనార్దన్, ఎల్బీ కాలేజీ



విద్యార్థి లంక మురళీమోహన్‌రెడ్డిని 1975 జూలైలో సిద్దిపేట సమీపంలోని గిరాయిపల్లి గుట్టల్లో చెట్లకు కట్టేసి కాల్చి చంపారు. దేశంలోని ఆయా రాష్ట్రాలలో పేరు మోసిన ఉద్యమకారులను ఎంతోమందిని కాల్చి చంపారు. 1977 మార్చిలో ఎమర్జెన్సీ ఎత్తివేశాక అనేక ఘటనలు వెలుగు చూశాయి. 1978–79 ప్రాంతంలో మళ్లీ విప్లవకారులు పెద్ద ఎత్తున ఒక్కటయ్యారు. సభలు, సమావేశాలు, సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తూ ఉద్యమాలకు మళ్లీ ఊపిరి పోశారు. స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి 33 ఏండ్లయినా వ్యవస్థలో ఏమాత్రం మార్పు రాలేదు. ఏ పేదవాడి కోసమైతే ఉద్యమాలు పుట్టాయో ఆ ఉద్యమాల ఆశలు, ఆశయాలు రవ్వంత కూడా నెరవేరలేదన్న ఉక్రోషంతో యువత మళ్లీ కదం తొక్కింది.

జమీందారులు, జాగిర్దారులు, దేశ్‌ముఖ్‌లు, దొరలు, భూస్వాముల పీడ విరుగుడు కాలేదు. ప్రభుత్వం, పాలకులు, అధికార యంత్రాంగం వారికి పెంపుడు అనుకూలంగా మారటంతో ఉద్యమాలు పెల్లుబుకాయి. నక్సలైట్లు 1978లో 'గ్రామాలకు తరలండి' పేరుతో ప్రజల దీనస్థితిని తెలుసుకున్నారు. 1978 డిసెంబర్ 8న నిర్వహించిన జగిత్యాల జైత్రయాత్ర తర్వాత ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమ పోరాటం మరింత పటిష్టమైంది. ఈ సభ తర్వాత కొండపల్లి సీతారామయ్య తన సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ(సీవోసీ)ని 1980 ఏప్రిల్ 22న పీపుల్స్ వార్ గ్రూప్ (పీడబ్ల్యూజీ)గా మార్చారు. 1981 ఏప్రిల్ 20న పీపుల్స్‌వార్ ఇంద్రవెల్లి గిరిజన మహాసభలు తెలంగాణలో ప్రకంపన సృష్టించాయి. పోలీస్ కాల్పుల్లో దాదాపు 18 మంది మరణించగా వందలాదిమంది క్షతగాత్రులయ్యారు. 1983లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తమ ఎన్నికల ప్రచారంలో నక్సలైట్లే దేశభక్తులని ప్రకటించారు. తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టారు. నక్సలైట్లు రాష్ట్రవ్యాప్తంగా తమ ఉద్యమాన్ని విస్తరిస్తూ మద్యపాన నిషేధం అమలు డిమాండ్ తీవ్రతరం చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ మద్యపానం నిషేధాన్ని అమలు చేశారు. నక్సలైట్లు తమ డిమాండ్ల సాధన కోసం రాజకీయ నాయకులు, అధికారులు సిబ్బందిని కిడ్నాప్ చేశారు. పోలీసులు, నక్సలైట్లకు మధ్య పోరు తీవ్రమైంది. నక్సలిజాన్ని అణచివేసే క్రమంలో పోలీసులు నక్సల్స్ సానుభూతిపరులపై కేసులు పెడుతూ దాడులు చేస్తూ ఎన్‌కౌంటర్లకు పాల్పడ్డారు. 1989లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నక్సలైట్లపై నిషేధం ఎత్తివేస్తున్నట్టు ప్రకటించారు. ఆ పరిస్థితిని నక్సలైట్లు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. యువత పెద్దసంఖ్యలో నక్సలైట్లలో కలిసిపోయారు. ఎంతోమంది మహిళలు సైతం ఉద్యమంలో చేరారు. ఉత్తర తెలంగాణలో నక్సలైట్ల ఒత్తిడితో కొందరు భూస్వాములు, దొరలు తమ భూములను పేదలకు పంచారు. చాలామంది దొరలు, భూస్వాములు, బడా రాజకీయ నాయకులు గ్రామాలను వదిలి పట్టణాల్లో తలదాచుకున్నారు. చాలామంది నక్సలిజంలో చేరి తమ స్వార్థ ప్రయోజనాలు వ్యక్తిగత కక్షలు తీర్చుకునేందుకు పనులు చక్కబెట్టుకునేందుకు బెదిరింపులకు దోపిడీ దొంగతనాలు కూడా పాల్పడ్డారు. వారిని కట్టడి చేసేందుకు నక్సలైట్లు కొందరిపై హింసాత్మక చర్యలకు దిగారు. సీపీఐ (ఎంఎల్), పీడబ్ల్యూజీ, మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసీసీఐ) తదితర ఉద్యమ పార్టీలన్నీ ఏకమై 2004 సెప్టెంబర్ 21న సీపీఐ మావోయిస్టు పార్టీగా అవతరించాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 2005లో నక్సలైట్లతో శాంతి చర్చలకు పిలుపునిచ్చారు, చర్చలు విఫలమయ్యాయి. నక్సలైట్లపై ప్రభుత్వం మళ్లీ నిషేధం అమలు చేస్తూ క్రమంగా నక్సలైట్లపై తీవ్ర ఒత్తిడి పెంచింది. 2006 నుంచి 2014 వరకు మలిదశ తెలంగాణ ఉద్యమం తీవ్రతరమైంది. కేసీఆర్ చేపట్టిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి నక్సలైట్లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను ప్రేరేపించి ఉద్యమానికి సన్నద్ధం చేశారు. అప్పటికే పోలీసు బలగాలు నక్సలైట్లపై అన్ని రకాలుగా అణిచివేత ధోరణితో ఎన్‌కౌంటర్లను తీవ్రతరం చేశారు. నక్సలిజంలోకి రిక్రూట్‌మెంట్ పూర్తిగా ఆగిపోయింది. దళ నాయకులు, కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వదిలి ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు వెళ్లారు. నక్సలిజాన్ని పూర్తిగా రూపుమాపాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ఏర్పాటు చేసి 50 వేల మంది సైనికులను రంగంలోకి దింపింది. అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు సాంకేతిక నైపుణ్యంతో చర్యలు చేపట్టింది. రెండేండ్లుగా నక్సల్స్‌కు, పోలీసు బలగాలకు భీకరపోరు జరుగుతూనే ఉన్నది. నిరుడు మే 21న జరిగిన పోలీస్ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతోపాటు 21 మంది కీలక నేతలు హతమయ్యారు, అక్టోబర్ 6న మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తోపాటు పలువురు కీలక నేతలు లొంగిపోయారు, 2017 నుంచి ఇప్పటివరకు దాదాపు పదివేలకు పైగా నక్సలైట్లు లొంగిపోగా వేల మంది హతులయ్యారు. మార్చి 31 వరకు నక్సల్స్ రహిత దేశంగా మారుస్తామని కేంద్రం తీసుకున్న భీష్మ శపథానికి మరో మూడు రోజులే గడువున్నది. ఆది నుంచి నక్సలిజంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి లొంగుబాటుతో పూర్తిగా నక్సలిజం తుడిచి పెట్టినట్టు అవుతుందని కేంద్రం భావిస్తున్నది. ఆయన భారతదేశంలో ఉన్నారా? విదేశాల్లో ఉన్నారా? అన్నది పోలీసులు విచారణ చేస్తున్నారు. త్వరలోనే ఆయనను లొంగిపోయాలా చేయాలన్నది పోలీసుల ప్రయత్నంగా కనిపిస్తున్నది. ఈ మూడు రోజుల్లో నక్సల్స్‌ను పూర్తిగా నిర్మూలించినట్టు కేంద్ర ప్రకటిస్తుందో లేదో వేచి చూడాలి.

సోమవారం 30 మార్చి 2026
http://www.agnidharanews.com
అగ్నిధార

# మార్చాల గ్రామంలో కన్నుల పండుగగా త్రీకుట వెంకటేశ్వర స్వామి రథోత్సవం



**ప్రధాన వీధులలో లాగి మొక్కులు తీర్చుకున్న గ్రామ ప్రజలు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో శ్రీ త్రికూట లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ పద్మావతి సామెత వెంకటేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఈ రథోత్సవంలో గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఆలయ పరిసరాల నుంచి ప్రారంభమైన స్వామి వారి రథం గ్రామంలోని జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారి వరకు భక్తులు రథాన్ని లాగారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పురోహితులు దత్త శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు,స్వామి వారి రథానికి మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు, పండితులు, గ్రామస్తులు, భక్తులు రథం ముందు యువతీ యువకులు కోలాటాలతో, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు రోడ్డు పోడుగునా గోవింద నామస్మరణతో అడుగుడుగునా భక్తి శ్రద్దలతో మంగళహారతులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువతి యువకులు భక్తులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



మార్చాల గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించినటువంటి శ్రీ సీతరాముల వారి కళ్యాణం , శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, వెంకటేశ్వర స్వామి రథోత్సవ మహోత్సవ కార్యక్రమాలను భజన భక్తి కోలాటాల బతుకమ్మలతో స్వామివారి కళ్యాణంను వీక్షించి , తీర్థ ప్రసాదాల స్వీకరించి విజయవంతం చేసిన మార్చాల గ్రామ పంచాయతీ పాలకవర్గం , ఆలయ కమిటీ సభ్యులకు, భజన భక్తులకు ,ప్రజా ప్రతినిధులకు , రైతులకు , యువజన సంఘాలకు , మహిళాలకు , గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ తలసాని కృష్ణ రెడ్డి,

## సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిరక్షరస్యులకు నవభారత సాక్షరత' పరీక్ష



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామం లో నిర్వహించిన నవభారత సాక్షరత పరీక్షను విజయవంతం చేయడం జరిగింది .18 నుండి 50 ఏళ్ల వయస్సు గల నిరక్షరాస్యులందరూ ఈ పరీక్షకు హాజరు కావడం జరిగింది .ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.అక్షర వికాస్ భాగంగా మహిళలకుఎగ్జామ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి వార్డు సభ్యులు బొచ్చుపల్లి శేఖర్ బండగల్ల జంగయ్య రాజమౌని భాగ్య మల్లె మొగ్గల శ్రీజ మరియు గ్రామ వి ఓ ఎ ఇమ్మిడి సాత్విక రబ్బానీ మండల్ అధికారి సి సి శ్రీశైలం విజయకుమార్ మరియు గ్రామ నాయకులు గ్రామ సిబ్బంది మల్లేష్ జంగయ్య రాములమ్మ చెన్నామా లక్ష్మమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన కప్పేర కవిత అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయల అందజేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల అధ్యక్షుడు షైబాజ్, ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు కైసర్, ఎస్సి సేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొండేళ్ల అశోక్ వార్డు సభ్యులు కప్పేర సహదేవ్, కప్పేర సురేందర్, దేవాలయ మాజీ డైరెక్టర్ లు మ్యాకల శ్రీనివాసులు, మొండేళ్ల రమేష్, మాజీ వార్డు సభ్యులు కప్పేర చంద్రయ్య యువజన విభాగం మండల మాజీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి నాయకులు ఆంజనేయులు, శ్రీశైలం, నరసింహా, జంగయ్య బాధిత కుటుంబ సభ్యులు సంజన్న తదితరులు పాల్గొన్నారు

# లేబర్ కోడులు రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తాం

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)




కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవనంలో ఆంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహించేదమహాసభలకు సిఐటియు అనుబంధ రంగాల వివిధ సంఘాల 20 మండలాల అధ్యక్ష కార్యదర్శులతో సహా ముఖ్య నాయకులు హాజరయ్యారు. మహాసభల కు ముఖ్యవక్త గా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు హాజరై ప్రసంగిస్తూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు దేశ సంపద దోచిపెడుతూ సంపన్న వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నదని సంపద సృష్టించే కార్మికులకు నష్టం చేసే విధంగా లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చి ఏప్రిల్ నుంచి అమలు చేయాలని చూస్తున్నదని దాన్ని అన్ని వర్గాల కార్మిక వర్గం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో లేబర్ కోడ్లను వెనకకు తీసుకోకపోతే దేశవ్యాప్తంగా సిఐటియు ముందుండి అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఆందోళనలు ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా లేబర్ కోడులను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానించాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. సిఐటియు జిల్లా మహాసభల సందర్భంగా ముందుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు సిఐటియు జెండావిష్కరణ చేశారు. వివిధ రంగాల సమస్యలపై సభలో చర్చించారు. రాబోయే రోజుల్లో అన్ని మండల సమన్వయ కమిటీలు మరియు గ్రామస్థాయి వరకు సిఐటియు నిర్మాణం జరపాలని ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం సిఐటియు ముందుండి కార్మికులను చైతన్య పరుస్తూ పోరాటాలకు సిద్ధం చేయాలని సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు ఉపాధ్యక్షులు పర్వతాలు, పసియుద్దీన్, సహాయ కార్యదర్శులు శివవర్మ, శంకర్ నాయక్ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతమ్మ ,మాసమ్మ, ఐకెపి వివోఎ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ హమాలి యూనియన్ రాష్ట్ర నాయకులు ఎన్. బాలయ్య ఐసీఈయూ– ఎల్ఐసి కల్వకుర్తి బ్రాంచ్ కార్యదర్శి లక్ష్మీనాచారి, సిఐటియు నాయకులు శివరాములు, దశరథం ,రవి అంగన్వాడీ యూనియన్ పద్మ జయమ్మ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళావతి జయమ్మ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మరియు ఇతర ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శితారసింగ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశీయ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు ఎంప్లాయిస్ వయసు పత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ. మల్లయ్య,ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు జగన్ గిరిజన సంఘం నాయకులు లక్పతి ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రామార్జున్ సిపిఎం నాయకులు ఎల్. బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కు కదలిరండి.




**జిల్లా కార్మిక సంఘాల జాయింట్ సమావేశం పిలుపు**

అగ్నిదారన్యూస్ గోదావరిఖని29

కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల సమావేశం గోదావరిఖని ఐఎఫ్ టీయు కార్యాలయంలో కామ్రేడ్ ఈ నరేష్ అధ్యక్షతనజరిగింది.ఈ సమావేశం కు ఐఎన్ టీ యూసీ భూమల చందర్.ఏఐటీయూసీ కడారి సునీల్,సిఐటియు ఏ ముత్యం రావు,టియుసిఐ తోకల రమేష్,ఐఎఫ్ టియు బి అశోక్ లు హాజరై మాట్లాడుతూ... ఏప్రిల్ ఒకటవ తేదీన పెద్దపల్లి జిల్లాలో ఆల్ డిపార్ట్మెంట్లు, కంపెనీలు కార్మ ణాలు, ఎన్టిపిసి,ఆర్ఎఫ్సిఎల్ సింగరేణి. అన్ని మండల కేంద్రాలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడుల ను.అమలు చేయడం లేదని ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్నికీ కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసుకొని కార్మిక వర్గాన్ని ఆదుకొని కార్మిక చట్టాలను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్మిక సంఘాల ప్రతినిధులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, సిపెల్లి రవీందర్, ఈసంపల్లి రాజేందర్, ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, రాజేశ్వరరావు,ఎడ్ల రవికుమార్,మట్ల సమ్మయ్య, చింతల శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# టిసిఎస్ అయాన్ జాబ్ అచీవర్ బిజినెస్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు

అగ్నిధారన్యూస్ గోదావరిఖని28



ఆదివారం రోజున శారద నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీస్ అండ్ ఆధ్వర్యంలో టిసిఎస్ అయాన్ జాబ్ అచీవర్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ అనే కార్యక్రమం మీద అవగాహన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి సుబ్బారావు అధ్యక్షత వహించగా కరీంనగర్ నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్ కుమార్,స్టడీ సెంటర్ కౌన్సిలర్ విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయం అధికారుల సూచన మేరకు అంబేద్కర్ విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమం మీద అవగాహన కల్పించడం జరిగింది.విద్యార్థినీ విద్యార్థులను అనేక రకాల నైపుణ్యాల పట్ల మరియు ఉద్యోగ అవకాశాల పట్ల అవగాహన కల్పిస్తూ వారి పేర్లను నమోదు చేసుకోవడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థులను నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి విద్యార్థినీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం తమ వంతు కృషిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగింది. ఇందులో తమ పేరును నమోదు చేసుకున్న వారికి విశ్వవిద్యాలయ అధికారులు విశ్వవిద్యాలయాలు స్కూటీ ద్వారా తమ యొక్క అర్హతలను బట్టి అడ్మిషన్ ఇస్తూ ఆపైన శిక్షణకు ఎంపిక చేయడంజరుగుతుందని.ఈ శిక్షణ ఇంగ్లీష్ కమ్యూనికేషన్స్, బిజినెస్, ప్రజెంటేషన్ స్కిల్స్ మరియు ఇతర ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ మీదశిక్షణఇవ్వడంజరుగుతుంది.కనుక అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో చదువుకుని మొదటి మరియు రెండవ సంవత్సర విద్యార్థులు ఈ కార్యక్రమం కొరకు నమోదు చేసుకొని సరైన శిక్షణ పొంది అనేక రకాల మల్టీనేషనల్ కంపెనీలలో అత్యుత్తమైన ఉద్యోగ అవకాశాలు పొందగలరని తద్వారా వారి జీవితాలను మార్చుకోగలరని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి సుబ్బారావు ఆకాంక్షించారు. తదుపరి కరీంనగర్ నుండి వచ్చిన రిసోర్స్ పర్సన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని వివరించి అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా సహాయ సహకారాలు అందించారు.

# నిరక్షరాస్యత లేని డివిజన్‌గా తీర్చిదిద్దుదాం

**మహిళల విద్యే అభివృద్ధికి ప్రతీక**

**: మార్కపురి సూర్య**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌ను నిరక్షరాస్యత లేని డివిజన్‌గా అభివృద్ధి చేయాలని సిపిఐ ఫ్లోర్ లీడర్, డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య పిలుపునిచ్చారు. మహిళల విద్య ద్వారానే సమాజం సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు.ఉల్లాస్ (ULLAS) పథకం కింద నిరక్షరాస్య మహిళలకు అక్షరాస్యత బోధించే కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెప్మా సీఓ శమంతకమణి తో కలిసి మాట్లాడిన సూర్య, మహిళలు చదువు పొందిన ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. డివిజన్ అభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాకుండా, నిరక్షరాస్యత నిర్మూలన, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పన కూడా ముఖ్యమని ఆయన వివరించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం ద్వారా ఎక్కువ మంది నిరక్షరాస్యులు విద్య నేర్చుకోవాలని సూచించారు.డివిజన్‌లోని నిరక్షరాస్య మహిళల పూర్తి జాబితాను సిద్ధం చేయాలని సమాఖ్య ఆర్పీలకు సూచించిన సూర్య, త్వరలో సాయంత్రం పాఠశాలను ప్రారంభించి, రెండు నెలలపాటు తన స్వంత ఖర్చులతో మహిళలకు అక్షరాస్యత బోధించనున్నట్లు ప్రకటించారు.ఈ



కార్యక్రమంలో ఆర్పీలు స్వర్ణలత, సరోజ, సుశీలతో పాటు సభ్యులు దేవలక్ష్మి, రాధ, ప్రమీల, సురేఖ, కళావతి, లక్ష్మి, పోచమ్మ, సమ్మక్క, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్ ఫేజ్-03"లో ఉచిత కంటి పరీక్ష శిబిరం

**రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ**

**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):**

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే "అరైవ్ అలైవ్ ఫేజ్-03" కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో మండలంలోని రాంపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌కు చెందిన వైద్య బృందం గ్రామానికి వచ్చి కంటి పరీక్షలు నిర్వహించింది. సుమారు 200 మంది గ్రామస్తులు ఈ శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేయగా, 5 మందిని కేటరాక్ట్ శస్త్రచికిత్స కోసం రిఫర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. సీట్ బెల్ట్, హెల్మెట్ వినియోగం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని



హెచ్చరించారు.

అదేవిధంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు సురక్షిత ప్రయాణంపై సూచనలు అందించారు.

## ఇంటి పన్నులు వేగవంతంగా వసూలు చేయాలి : డీపీవో వెంకటేశ్వరరావు



**తాండూర్ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి నెల 30 తేదీ లోగా ముగుస్తున్నందున ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి వెంకటేశ్వర్ రావు ఆదేశించారు. వసూళ్లలో వెనుకబడ్డ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని తాండూర్, రాజీవ్ నగర్, కొత్తపల్లి గ్రామపంచాయతీలను బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి కె సతీష్ కుమార్‌తో కలిసి ఆదివారం సందర్శించారు. ప్రతిరోజూ ఉదయం వంద శాతం ఇళ్ల నుండి తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరించాలని, సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి, వర్మీ కంపోస్ట్ తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నిల్వ ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ?మురుగు కాలువల్లో పూడిక తీయడం, బ్లీచింగ్ పౌడర్, సోడియం హైపోక్లోరైట్ పిచికారీ క్రమ తప్పకుండా చేయాలన్నారు. నర్సరీలో మొక్కలకు నీరు పోయడం, కలుపు మొక్కల తొలగింపు వంటి పనులు నిరంతరం జరగాలని వివరించారు. లైసెన్స్ లేకుండా నడుపుతున్న వ్యాపార సంస్థలపై జరిమానా విధించి, వారి నుంచి ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూలు చేయాలని కోరారు. పాత లైసెన్స్‌లను ఈ ఏడాదికి రెన్యూవల్ చేయించి నిధులను పంచాయతీ ఖాతాలో జమ చేయాలన్నారు. పంచాయతీలోని పలు రకాల రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ముఖ్యంగా క్యాష్ బుక్, స్టాక్ రిజిస్టర్లను ప్రతిరోజూ నిర్వహించాలని ఆదేశించారు. ?తాగునీటి సరఫరాలో లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించి, నీరు వృథా కాకుండా చూడాలని తెలిపారు. డీపీవో వెంట మండల పంచాయతీ అధికారి జీ అనిల్ కుమార్, సర్పంచులు ఆకుల వెంకటేష్, మామిడాల లలిత, ముడిమడుగుల సురేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ముగిసిన ఉగాది నల్లవజ్రం పురస్కారాలు.. ఒకే వేదికపై విభిన్న రంగాల కళాకారులు



**కోల్ :** గోదావరిఖనిలో కోల్ బెల్ట్ విభిన్న రంగాల కళాకారులు సందడి చేశారు. హైదరాబాద్ తార ఆర్ట్స్ అకాడమి నిర్వహించిన ఉగాది, నల్లవజ్రం పురస్కారాల రెండు రోజుల పండుగ ఆదివారం వైభవోపేతంగా ముగిసింది. స్థానిక మార్కండేయ కాలనీ ఫంక్షన్ హాల్లో ఈ కళోత్సవాలకు ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ తదితరులు ముఖ్యతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దర్శకులు ఘంటాడి కృష్ణ సంగీత విభావరి ఆకట్టుకుంది. ఒకే వేదికపై కోల్బెల్టు ప్రాంత విభిన్న సంస్కృతుల కళాకారుల ప్రదర్శనలు కళాభిమానులను మంత్రముగ్ధులను చేశాయి. పలువురు అతిథులు మాట్లాడుతూ ప్రశంసలే కళాకారులను ముందుకు నడిపిస్తాయని నమ్మి తార ఆర్ట్స్ అకాడమి నిర్వాహకుడు సంకె రాజేష్ ప్రతి ఏటా గోదావరిఖనిలో ఈ కళోత్సవాలు నిర్వహించడం శుభ సూచికమన్నారు. కళాకారులు అదృష్టవంతులనీ, ప్రతి వ్యక్తిలో టాలెంట్ ఉండటం సహజమనీ, కానీ, కళలు కొందరిలోనే ఉంటాయనీ, జీవితంలో ఒకే వ్యక్తి ఇద్దరుగా రెండు పాత్రలు పోషించేది ఒక్క కళాకారులేనని గుర్తు చేశారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన ఈద రాంచందర్, పందిళ్ల శ్యాంసుందర్, డాక్టర్ రమేశ్‌బాబు, శ్రీనిధి, మోహన్, వెంకటరాజం, అంజయ్య, గంధం శ్రీనివాస్, కొమ్ము అశోక్ తదితరులకు నల్ల వజ్రం, ఉగాది పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు కే.స్వామి, దామెర శంకర్, మేజిక్ రాజా, దయా నర్సింగ్, చంద్రపాల్, చీకటి అంజయ్య, కనకం రమణయ్య, చల్లా ప్రవీణ్, రాజలింగు, శ్రీనివాస్ తోపాటు పలు జిల్లాలకు చెందిన పురస్కార, అవార్డు గ్రహీతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**: డా. మార్షల్ దుర్గం నగేష్**

**సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలంటూ డిమాండ్.**

**అగ్న ధార న్యూస్,(రామగుండం):**

దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేపట్టాలని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చి 24న దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా పరిగణించరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. ఈ తీర్పును వెంటనే పునఃసమీక్షించాలని కోరారు. రిజర్వేషన్లను మతంతో అనుసంధానం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. శతాబ్దాలుగా దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష, అంటరానితనం, ఆర్థిక--విద్యా వెనుకబాటుతనం నుండి బయటపడేందుకు రిజర్వేషన్లు కల్పించబడినవని, ఇవి మతానికి సంబంధించినవి కాదని స్పష్టం చేశారు. మత స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉన్నప్పటికీ, మతం మార్చుకున్న దళితులకు రిజర్వేషన్లు లేకపోవడం అన్యాయమన్నారు. దళితులు ఇతర మతాలలోకి మారినా వివక్ష తగ్గడం లేదని, కాబట్టి మతాన్ని ఆధారంగా చేసుకుని హక్కులను నిరాకరించడం సరికాదని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రాజ్యాంగ సవరణ ద్వారా దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో రెండు అసెంబ్లీల్లో ఈ అంశంపై తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపాలని కోరారు. రిజర్వేషన్లను బలహీనపరచే చర్యలను అంగీకరించబోమని స్పష్టం చేశారు.

## అటవీ భూమిని చదును చేసేందుకు ప్రయత్నం.. అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు



**వాహనాలు వదిలి పారిపోయిన దుండగులు**

**వాహనాలు సీజ్ చేసిన ఫారెస్ట్ అధికారులు**

**రుద్రంగి :** రుద్రంగి మండలకేంద్రంలోని నల్లగుట్ట ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను నరికివేసి భూమిని చదును చేస్తున్నారన్న సమాచారంతో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాఘవేందర్, బిట్ ఆఫీసర్ బాలకృష్ణ చెట్లు నరికిన ప్రాంతానికి వెళ్లగా వారి రాకను గమనించిన వ్యక్తులు వాహనాలను అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ ఆరు ద్విచక్రవాహనలను అక్కడే వదిలేసి వెళ్లడంతో వాటిని సీజ్ చేసి పోలీస్టేషన్‌కు తరలించమన్నారు. ఆ వాహనాలు ఎవరివి చెట్లను నరికిన వ్యక్తులు ఎవరన్నది దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇష్టానుసారంగా అటవీ చెట్లను నరికి వేయడం వల్ల భావితరాలకు భవిష్యత్‌కు ఆధారమైన అటవీ ప్రాంతం కనుమరుగు అవుతుందని అంతే కాకుండా అక్రమంగా అటవీ ప్రాంతంలో చెట్లను నరికిన భూమిని చదును చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని వాహనాలను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. అటవీ ప్రాంతాన్ని పరిరక్షించేందుకు ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ విక్రమ్, హోమ్ గార్డ్ నర్సయ్య, వాచర్లు ఉన్నారు.

## కోరికలు తీర్చే పవిత్ర ఏకాదశి

హిందూ సంప్రదాయంలో ఏకాదశి వ్రతాలకు అత్యంత విశిష్ట స్థానం ఉంది. ప్రతి నెలలో వచ్చే రెండు ఏకాదశుల్లో చైత్రమాసం శుక్లపక్షంలో వచ్చే కామద ఏకాదశి ప్రత్యేకమైనది. "కామద" అన్న పదానికి అర్థం ? "కోరికలు నెరవేర్చే". అందుకే ఈ ఏకాదశిని కోరికల పరిపూరణకు కారణమయ్యే పవిత్ర దినంగా భావిస్తారు. ఈ ఏకాదశికి మరొక పేరు 'దమన ఏకాదశి'. ఇది మనిషి లోపాలను ? కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలను ? దమన చేసే శక్తిని కలిగి ఉంటుంది. ఈ వ్రతాన్ని ఆచరించడం వలన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శుభాలు సిద్ధిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయి. వరాహ పురాణం ప్రకారం శ్రీకృష్ణుడు ధర్మరాజుకు ఈ వ్రత మహాత్మ్యాన్ని వివరించాడు. వశిష్ఠ మహర్షి దిలీప మహారాజుకు ఈ వ్రత విశిష్టతను వివరించాడని కూడా పురాణ ప్రస్తావన ఉంది. ఈ వ్రతం ద్వారా సంతాన లభ్యం, వైవాహిక జీవిత సౌఖ్యం, సౌభాగ్య స్థిరత్వం లభిస్తాయని నమ్మకం. పూర్వం రత్నపుర అనే రాజ్యంలో పుండరీకుడు అనే రాజు పాలన సాగించేవాడు. ఆయన రాజసభలో గంధర్వులు, కిన్నెరులు, కింపురుషులు, అప్సరసలు కళలతో వినోదాన్ని అందించేవారు. ఒకరోజు, లలితకాంత అనే గంధర్వుడు తన భార్య లలితను గురించిన ఆలోచనలతో తక్కువ నిబద్ధతతో కళా ప్రదర్శన ఇవ్వడం గమనించిన రాజు, కోపంతో అతనిని రాక్షసుడిగా కమ్మని శపించాడు. తన స్వరూపం కోల్పోయిన లలిత కాంతుని భార్య లలిత, భర్తను రక్షించేందుకు శృంగి మహర్షిని ఆశ్రయించింది. మహర్షి ఆమెకు కామదా ఏకాదశి వ్రతం ఆచరించమని ఉపదేశించాడు. లలిత భక్తిశ్రద్ధలతో వ్రతం ఆచరించడంతో భర్తకు శాప విమోచనం లభించి పూర్వరూపాన్ని పొందాడు. వీరిద్దరూ మోక్షాన్ని పొందినట్లు పురాణం చెబుతుంది. దశమి రోజున సాయంత్రం తర్వాత తిండి తీసుకోకుండా ఉపవాసానికి సిద్ధమవ్వాలి.

## విద్యుత్ కార్మికుల జీవితాల్లో చీకట్లు

**టివిఏఈజేఏసి ఆవేదన**

**ఏప్రిల్ 8 మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపు**

**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):**

రాష్ట్రానికి వెలుగులు పంచే విద్యుత్ కార్మికుల జీవితాల్లో మాత్రం చీకట్లు కమ్ముకున్నాయని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఈజేఏసి) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే తమ జీవన పరిస్థితులు మెరుగుపడతాయని ఆశించినా, నిరాశే మిగిలిందని తెలిపారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ మల్లా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా అర్హతలు కలిగిన ఆర్టిజన్ కార్మికులను వెంటనే కన్వర్షన్ చేయాలని, ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా గుర్తించడంతో పాటు పీస్ రేట్, ఒప్పంద కార్మికులను కూడా ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు. అదేవిధంగా పిఆర్సి-2026 వేతన చట్టాన్ని అమలు చేసి జీతాలను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ సంస్థ యాజమాన్యం కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉద్యమాలు కొనసాగుతున్నాయని, తమ హక్కుల సాధన కోసం పోరాటం మరింత ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 8న రాఘవాపూర్ డివిజన్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి విద్యుత్ కార్మికుడికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కో-కన్వీనర్ మేడవేని ఎల్లయ్య, ఇరుగురాల్ల రమేష్, కాంపెల్లి రఘు, జూపాక వెంకటేష్, జూపాక శంకర్, చెల్లోజు రాజేషం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో గోల్డ్ చైన్ లభ్యం

**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద రాత్రి సమయంలో ఒక గోల్డ్ చైన్ లభ్యమైంది. ఈ గోల్డ్ చైన్ పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అహ్మద్ షేక్‌కు దొరికినట్లు సమాచారం. లభించిన గోల్డ్ చైన్‌ను భద్రత దృష్ట్యా పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ శ్రీనివాస్ వద్ద ఉంచినట్లు తెలిపారు. గోల్డ్ చైన్ కోల్పోయిన వారు తమ వివరాలతో ముందుకు రావాలని సూచించారు. గోల్డ్ చైన్ యజమానులు సరైన గుర్తింపుతో సంప్రదించేందుకు అహ్మద్ షేక్‌ను 9642929925 నంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. పోలీసులు కూడా ప్రజలు తమ విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## శెవ్వ శంకరయ్య కు ఘన సన్మానం



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన శెవ్వ శంకరయ్య యాదవ్ కు జూలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆదివారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రెబల్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరటి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం రాజ మహేందర్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు బొల్లంపెల్లి తిరుపతి గౌడ్, నాయకులు గడ్డం మధునయ్య గౌడ్, జంగిలి కుమార్యాదవ్ , చిట్యాల రాయలింగుయాదవ్ , గోస్కుల జగన్ యాదవ్, రవీందర్ చారి, బర్ల నర్సయ్య, ఇజ్జగిరి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 6లోపు జర్నలిస్టులు అక్రెడిటేషన్‌కు దరఖాస్తు చేయాలి

**అగ్ని ధార న్యూస్ ,(హైదరాబాద్,):**

రాష్ట్రంలోని జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డుల కోసం ఏప్రిల్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక సూచించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జర్నలిస్టులు తమ యాజమాన్యాల నుంచి పొందిన సిఫార్సు లేఖతో పాటు అవసరమైన పేపర్ కటింగులు, విద్యార్హతల సర్టిఫికెట్లు జత చేయాలని తెలిపారు. ఇండిపెండెంట్ జర్నలిస్టులు సంబంధిత ఎడిటర్ నుంచి తమ రచనలను ధృవీకరించే లేఖను కూడా సమర్పించాలని సూచించారు. అదేవిధంగా, ఇతర వృత్తులు లేదా పదవుల్లో (సొసైటీ చైర్మన్, డైరెక్టర్, ప్రభుత్వ ఉద్యోగి, న్యాయవాది, సర్పంచ్ తదితర) కొనసాగడం లేదని సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయడంతో పాటు హార్డ్ కాపీని సంబంధిత డిపిఆర్ఓ కార్యాలయాల్లో సమర్పించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి మాత్రమే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం సమర్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ రెండు సార్లు సమావేశమై జీఓ అమలు, విధివిధానాలపై చర్చించిందని తెలిపారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రక్రియ కొనసాగుతోందని, వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తూ అర్హులైన వారికి కార్డులు జారీ చేసే చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

## అందరికీ విద్య అందించడమే లక్ష్యం

**సర్పంచ్ రమేష్**

**ఉల్లాస్ సాక్షరత కార్యక్రమంలో వయోజన మహిళలకు పరీక్షలు**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :**

దేశంలో ప్రతి ఒక్కరికి విద్య అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని నిమ్మనపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్ తెలిపారు. ఆదివారం నిమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉల్లాస్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా వయోజన మహిళలకు రాత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ, 2011 జనాభా లెక్కల ప్రకారం దేశం అక్షరాస్యత విషయంలో సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. దేశంలో 15 సంవత్సరాల కంటే పైబడిన వయస్సు గలవారిలో 25.76 కోట్లమంది నిరక్షరాస్యులుగా ఉన్నారని తెలిపారు. వీరిలో 9.08 కోట్లమంది పురుషులు, 16.68 కోట్లమంది మహిళలు ఉన్నారని వివరించారు. సాక్షర్ భారత్ కార్యక్రమం కింద 2009-10 నుంచి 2017-18 మధ్య 7.64 కోట్లమందిని అక్షరాస్యులుగా మార్చినప్పటికీ, ఇప్పటికీ సుమారు 18.12 కోట్లమంది వయోజనులు నిరక్షరాస్యులుగానే ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ సాక్షరత కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వయోజన మహిళలకు విద్యాబోధనతో పాటు పరీక్షలు నిర్వహించడం ద్వారా అక్షరాస్యతను పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అట్ల కుమార్, జిల్లా ఐబీ ఏపీఎం నర్సమ్మ, సీసీ రజిత, వివోఏ అరుణ, వివో అధ్యక్షురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

## వాట్సప్‌లో డ్యూయల్ అకౌంట్ సదుపాయం



మెటాకు చెందిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సప్, పలు కొత్త ఫీచర్లను శుక్రవారం ప్రకటించింది. ఇకపై ఐఫోన్ వినియోగదారులు ఒక ఫోన్‌లో, ఒకేసారి రెండు వాట్సప్ ఖాతాలు నిర్వహించుకోవచ్చు. దీంతో పాటు ఫోటో ఎడిటింగ్, మెసేజ్ డ్రాఫ్టింగ్ కోసం కొత్త కృత్రిమ మేధ (ఏఐ) టూల్స్‌నూ సంస్థ తీసుకొచ్చింది. ఇప్పటివరకు ఆండ్రాయిడ్ మొబైల్ వినియోగదారులకే 'టూ అకౌంట్స్, వన్ ఫోన్' ఫీచర్ అందుబాటులో ఉండగా.. ఇప్పుడు ఐఓఎస్ ప్లాట్‌ఫాం పైనా అందుబాటులోకి రానుంది. వ్యక్తిగత, వృత్తిపర సంభాషణలను నిర్వహించడానికి వినియోగదారులు రెండు వేర్వేరు ఫోన్లు వినియోగించాల్సిన అవసరం ఇకపై ఉండదని వాట్సప్ తమ బ్లాగ్‌లో పేర్కొంది. యాప్ కింద భాగంలో కనిపించే ప్రొఫైల్ పిక్చర్ ద్వారా ప్రస్తుతం ఏ ఖాతా యాక్టివ్‌గా ఉందో వినియోగ దారులు గుర్తించొచ్చు. జనరేటివ్ ఏఐ ట్రెండ్‌కు అనుగుణంగా, వాట్సప్ నేరుగా చాట్ లలో 'మెటా ఏఐ'ను అనుసంధానిస్తోంది. వినియోగదారులు ఇకపై మెటా ఏఐ ఉపయోగించి ఫోటోలను టచ్-అప్ చేయడం, అనవసరమైన అంశాలను తొలగిం చడం, బ్యాక్‌గ్రౌండ్ మార్చడం లేదా ఫోటో పంపే ముందు వివిధ స్టైల్స్ వాడటం వంటివి చేయొచ్చు. సంభాషణ సందర్భాన్ని బట్టి సమాధానాలను 'ఏఐ రైటింగ్ హెల్ప్' ఫీచర్ సూచిస్తుంది. ఏఐ టూల్స్ వల్ల భద్రతాపరమైన ఆందోళనలు తలెత్తవని, వినియో గదారుల చాట్‌లు పూర్తి 'ప్రైవేట్'గా ఉంటాయని వాట్సప్ స్పష్టం చేసింది. మెటా ఏఐ కొత్త ఫీచర్లు వినియోగదారులందరికీ వెంటనే అందుబాటులోకి రాకపోవచ్చని కంపెనీ తెలిపింది.

## హర్మూజ్ జలసంధిలో తగ్గని ఉద్రిక్తతలు..
## రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు రెట్టింపు

అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో ఏర్పడిన ఉద్రిక్తతల కారణంగా భారత్ తన వ్యూహాన్ని మార్చింది. అమెరికా-ఇరాన్ యుద్ధం కారణంగా చమురు సరఫరాకు ఆటంకాలు కలగడంతో భారత్ మళ్లీ రష్యా వైపు మొగ్గు చూపుతోంది. జనవరి నెలతో పోలిస్తే రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు ఏకంగా రెట్టింపు అయ్యే అవకాశం ఉందని తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో భారత్ మొత్తం ముడి చమురు దిగుమతుల్లో రష్యా వాటా 40 శాతానికి చేరుకోనుంది. సాధారణంగా భారత్ తన చమురు అవసరాల కోసం ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈలపై ఎక్కువగా ఆధారపడుతుంది. అయితే, హర్మూజ్ జలసంధి గుండా రవాణా కష్టతరం కావడంతో రష్యా నుంచి తక్కువ ధరకే లభించే చమురు భారత్‌కు ఊరటనిస్తోంది. అయితే, గతంలో రష్యన్ చమురుపై ఆంక్షలు ఉన్నప్పటికీ, అంతర్జాతీయంగా చమురు ధరలను కంట్రోల్ చేసేందుకు ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 30 రోజుల పాటు మినహాయింపువ్వగా అది భారత్‌కు పూర్తిగా కలిసొచ్చింది. మార్చి 19న భారత పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ, రష్యా డిప్యూటీ ఇంధన మంత్రి పావెల్ సోరోకిన్ మధ్య జరిగిన చర్చల్లో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# పేరుకే ఎంఎస్‌ఎంఈ పాలసీ!

ఎంఎస్‌ఎంఈ రంగం అభివృద్ధి విషయంలో ప్రభుత్వ వైఖరి ఆరంభశూరత్వంగా మారింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్‌ఎంఈ) రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నూతన పాలసీని ప్రవేశపెట్టి రెండేండ్లు కావాస్తున్నా ఇంతవరకు ఉత్తర్వులు విడుదల చేయకపోవడమే ఇందుకు నిదర్శనం. చిన్నతరహా యూనిట్లు నెలకొల్పాలనుకునేవారు ప్రభుత్వ ఉత్తర్వులకోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంఎస్‌ఎంఈ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కొత్త పాలసీని ప్రవేశపెడతామని ప్రకటించింది. సెప్టెంబర్ 2024లో ఎంఎస్‌ఎంఈ పాలసీ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా రాబోయే ఐదేండ్లలో రూ. 4వేల కోట్ల పెట్టుబడితో 25వేల కొత్త యూనిట్లు, 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రకటించింది. పరిశ్రమలకు అవసరమైన భూములు, రుణాలు, ముడి సరుకు, సాంకేతికత, నైపుణ్యం, మారెటింగ్ తదితర ఆరు ప్రధాన సవాళ్లను పరిషరించడంపై ఈ పాలసీ దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు. ఇందులో ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన టీ-ఐడియా, టీ-ప్రైడ్ పథకాల్లోని ప్రోత్సహకాలనే కాస్త అటుఇటుగా మార్చి అమలుచేయాలని నిర్ణయించారు. మూలధన పెట్టుబడిపై 25శాతం వరకు సబ్సిడీలు, ప్రత్యేక ఎంఎస్‌ఎంఈ పార్క్‌ల ఏర్పాటు, ప్రైవేట్ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీల ఏర్పాటు, సిడ్బీతో కలిసి మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను చేర్చారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే భూములకు సంబంధించి గతంలో 33శాతం రాయితీ ఉండగా, కొత్త పాలసీలో దాన్ని 50 శాతానికి పెంచారు. తెలంగాణ పర్యాటకం జీఎస్‌డీపీలో ఎంఎస్‌ఎంఈల వాటాను 10 శాతం పెంచాలని, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని, ఈ-కామర్స్ ద్వారా మార్కెట్ అవకాశాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. టాటా టెక్నాలజీస్ సౌజన్యంతో రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీ)గా మార్చడం ద్వారా పరిశ్రమలకు నైపుణ్యం గల సిబ్బందిని అందించాలని నిశ్చయించారు. స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటుచేసి పరిశ్రమలకు నైపుణ్యాలను వృద్ధి చేయాలని నిర్ణయించారు.

### కేంద్ర పథకాలు తమవిగా చెప్పుకుంటున్న సర్కార్



అయితే, పాలసీకి సంబంధించి ఘనంగా మార్గదర్శకాలు రూపొందించిన ప్రభుత్వం, ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయలేదు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఎంఎస్‌ఎంఈల ప్రోత్సాహానికి తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ.. నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీని తెచ్చినట్టు, మార్గదర్శకాలు కూడా రూపొందించినట్టు, త్వరలోనే ఉత్తర్వులు జారీచేస్తామని వెల్లడించింది. అంతేకాకుండా పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలతో ఎంఎస్‌ఎంఈలకు సహకారం అందిస్తున్నట్టు తెలిపింది. పాలసీ ప్రవేశపెట్టి రెండేండ్లు కావస్తున్నా ఇంతవరకు ఉత్తర్వులు జారీచేయకపోగా, కేంద్ర ప్రభుత్వ పథకాలను తాము అమలు చేస్తున్నట్టు చెప్పడం విమర్శలకు తావిస్తున్నది. కొత్త పాలసీ అమల్లోకి వస్తే అదనపు ప్రయోజనాలు పొందవచ్చనే ఉద్దేశంతో చాలామంది పారిశ్రామికవేత్తలు ఎదురుచూస్తున్నారు.

**ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024 ప్రధానాంశాలు..**

ఆర్థిక ప్రోత్సాహకాలు, స్థిర మూలధన పెట్టుబడిపై 25శాతం సబ్సిడీ.

మహిళలు, ఎస్సీ/ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 20శాతం అదనపు సబ్సిడీ.

మౌలిక సదుపాయాలు, ఎంఎస్‌ఎంఈ పార్‌లు, ప్రైవేట్ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలు.

నిధుల లభ్యత, కష్టాల్లో ఉన్న పరిశ్రమలకు మద్దతుగా ప్రత్యేక 'నిధి' ఏర్పాటు.

సిడ్బీతో కలిసి ప్రత్యేక సదుపాయాలు

65 ఐటీఐలను టాటా గ్రూప్‌తో కలిసి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

పరిశ్రమల శాఖలో ప్రత్యేక విభాగం(డెడికేటెడ్ వింగ్), 40 కీలక పారామీటర్లతో నిరంతర పర్యవేక్షణ.

ముఖ్య లక్ష్యాలు..

రాష్ట్ర జీఎస్డీపీలో ఎంఎస్‌ఎంఈల వాటా10 శాతం పెంచడం.

స్థానిక తయారీని ప్రోత్సహించడం, ఈ-కామర్స్ ద్వారా మారెట్ అవకాశాలు విస్తరించడం.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీఎఫ్‌సీ మరియు సీబీటీఎఫ్‌ల బలోపేతం.

## ట్యాబ్లెట్ పీసీల్లో శాంసంగ్ టాప్..



ముంబై: భారత ట్యాబ్లెట్ పీసీ మార్కెట్ 2025లో వార్షిక ప్రాతిపదికన 2% వృద్ధి సాధించింది. ముఖ్యంగా శాంసంగ్ 31% మార్కెట్ వాటాతో తొలి స్థానంలో నిలవగా.. యాపిల్ 20% వాటాతో రెండో స్థానాన్ని దక్కించుకుంది. లెనోవో (15%) మూడో స్థానంలో నిలిచిందని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ ఇటీవల విడుదల చేసిన తన నివేదికలో పేర్కొంది. "ప్రముఖ బ్రాండ్లు చేపట్టిన వ్యూహాత్మక ఉత్పత్తి నవీకరణల కారణంగా భారత ట్యాబ్లెట్ మార్కెట్‌లో ప్రీమియం వైపు స్పష్టమైన మార్పు కనిపించింది. రూ.30,000--రూ.40,000 ధర విభాగం అత్యంత వేగంగా పెరుగుతున్న సెగ్మెంట్‌గా మారింది. ఈ విభాగంలో షిప్‌మెంట్‌లు దాదాపు 7 రెట్లు పెరిగాయి. ఇది అత్యాధునిక పనితీరు గల డివైస్‌లపై కస్టమర్లకు పెరుగుతున్న ఆసక్తి సూచిస్తుంది." అని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ ప్రధాన అనలిస్ట్ అన్షికా జైన్ తెలిపారు.

కొనసాగిన శాంసంగ్ హవా: భారత్ ట్యాబ్లెట్ పీసీ మార్కెట్‌లో గతేడాది కూడా శాంసంగ్ అగ్రస్థానంలోనే కొనసాగింది. ట్యాబ్లెట్ల సరఫరాలు వార్షిక ప్రాతిపదికన 15% వృద్ధితో మార్కెట్ వాటా 2024లో 27% నుంచి 2025లో 31 శాతానికి పెరిగింది. గెలాక్సీ ట్యాబ్ ఏ9 సిరీస్‌కు మంచి డిమాండ్ నెలకొనడం, తరువాత ఏ11 సిరీస్ ప్రవేశంతో వృద్ధి కొనసాగింది. రూ.15,000-రూ.30,000 విభాగంలో శాంసంగ్ తన ఆధిపత్యాన్ని మరింత బలపరిచింది. అలాగే గెలాక్సీ ట్యాబ్ ఎస్ సిరీస్ ద్వారా ప్రీమియం విభాగంలో కూడా తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంది.

యాపిల్ వాటా స్వల్ప తగ్గుదల: మార్కెట్ వాటా స్వల్పంగా రెండు శాతం క్షీణించినప్పటికీ యాపిల్ మొత్తం మీద 20 శాతం వాటాతో శాంసంగ్ తర్వాత రెండో స్థానంలో నిలిచింది. రూ.30,000-శ్రీ రూ.40,000 ధర విభాగంలో ఐప్యాడ్ (2025) 128జీబీ మోడల్‌కు మంచి డిమాండ్ ఉండటం గమనార్హం. ఐప్యాడ్ ప్రో సిరీస్‌లో ఓఎల్ఈడీ టెక్నాలజీ వినియోగం పెరగడంతో ప్రీమియం సెగ్మెంట్‌లో కంపెనీ స్థానం బలపడింది. లెనోవో 24% సప్లై వృద్ధితో 15 శాతం మార్కెట్ వాటాను దక్కించుకోగా, షియోమీ 74% షిప్‌మెంట్ పెరు గుదలతో 11% మార్కెట్ వాటాను సాధించింది.

# ఉత్కంఠ పోరు..

## చివరి బంతికి సిక్స్ కొట్టి గెలిచిన సౌతాఫ్రికా



క్రైస్ట్‌చర్చ్ వేదికగా న్యూజిలాండ్-దక్షిణాఫ్రికా మహిళల మధ్య జరిగిన తొలి వన్డే అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ఆఖరి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన ఈ పోరులో 2 వికెట్ల తేడాతో సౌతాఫ్రికా విజయం సాధించింది. ప్రోటీస్ విజయంలో యువ ఆల్‌రౌడర్ కైలా రేనెకేది కీలక పాత్ర. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 268 పరుగులకు ఆలౌట్ అయింది. టాపార్డర్ పెద్దగా రాణించికపోయినప్పటికి.. మిడిలార్డర్ బ్యాటర్ మ్యాడీ గ్రీన్ మాత్రం 85 పరుగులతో సత్తాచాటింది. ఆమెతో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ ఇసాబెల్లా గేజ్ 37 పరుగులతో రాణించింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయాబొంగా ఖాకా 6 వికెట్లు పడగొట్టి కివీస్ వెన్ను విరిచింది. ఆమెతో పాటు ట్రయోన్ రెండు, తుమీ సెఖుఖునే, నడైన్ డిక్లార్క్ తలా వికెట్ సాధించారు. అనంతరం 269 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాకు ఆరంభంలోనే గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఓపెనర్లు బ్రిట్జ్(0), లారా వోల్వడర్ట్(16) వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేరారు. ఈ సమయంలో అన్నేరీ డెర్క్‌సెన్( 72), సునే లూస్(53) తమ అద్భుత ఇన్నింగ్స్‌లతో జట్టును ఆదుకున్నారు. అయితే వీరిద్దరూ ఔటయ్యాక ప్రోటీస్ మళ్లీ కష్టాల్లో పడింది. ఈ క్రమంలో నడైన్ డిక్లార్క్(39), కైలా రేనెకే(42) జట్టును గెలిపించే బాధ్యతను తమ భుజాన వేసుకున్నారు. డిక్లార్క్ ఔటైనప్పటికి రేనెకే మాత్రం తన పట్టును వీడలేదు. చివరి ఓవర్‌లో ప్రోటీస్ విజయానికి 14 పరుగులు అవసరమయ్యాయి. సుజీ బేట్స్ వేసిన ఈ ఓవర్‌లో తొలి రెండు బంతులకు కేవలం రెండు పరుగులు మాత్రమే ఇచ్చాయి. దీంతో విజయసమీకరణం 4 బంతుల్లో 12 పరుగులగా మారింది. ఆ తర్వాత మూడో బంతికి రేనెకే అద్భుతమైన సిక్సర్ బాదింది. దీంతో మూడు బంతుల్లో 6 పరుగులు అవసరమయ్యాయి. అయితే అనుహ్యంగా తర్వాత రెండు బంతులకు ఎలాంటి పరుగులు రాలేదు. దీంతో సౌతాఫ్రికా విజయానికి ఆఖరి బంతికి సిక్స్ అవసరమైంది. అయితే రేనెకే అద్భుతమైన సిక్స్ బాది ప్రోటీస్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించింది. రేనెకే ఇదే తొలి వన్డే మ్యాచ్ కావడం విశేషం.

## ఎస్ఆర్‌హెచ్‌పై విజయం.. కోహ్లీ ఫ్లయింగ్ కిస్



ఐపీఎల్ 2026 సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) శుభారంభం చేసింది. శనివారం ఎస్ఆర్‌హెచ్‌తో జరిగిన సీజన్ తొలి మ్యాచ్‌లో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం ఖరారు కాగానే స్టేడియంలో అందరినీ ఆకట్టుకునేలా ఒక క్యూట్ 'విరుష్క' మూమెంట్ చోటుచేసుకుంది. గెలుపు ఆనందంలో విరాట్ కోహ్లీ తన హెల్మెట్ తీసి, స్టాండ్స్‌లో తన కోసం ఉత్సాహంగా చీర్ చేస్తున్న భార్య అనుష్క శర్మ వైపు చూస్తూ ముద్దుగా 'ఫ్లయింగ్ కిస్' ఇచ్చాడు. దానికి స్పందనగా అనుష్క కూడా ఏమాత్రం ఆలస్యం చేయకుండా అంతే ప్రేమగా కోహ్లీకి రిటర్న్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చింది. ఈ దృశ్యాన్ని అక్కడే మ్యాచ్ చూడటానికి వచ్చిన ఆర్‌సీబీ మహిళల జట్టు క్రికెటర్లు స్మృతి మంధాన, జెమిమా రోడ్రిగ్స్, శ్రేయాంక పాటిల్ నవ్వుతూ ఆశ్చర్యంగా చూశారు. ఈ అందమైన క్షణంతో చిన్నస్వామి స్టేడియం ఒక్కసారిగా అభిమానుల అరుపులతో హోరెత్తిపోయింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు, కెప్టెన్ ఇషాన్ కిషన్ 80 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోరు చేసింది. అయితే 202 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేజ్ మాస్టర్ విరాట్ కోహ్లీ క్రీజులో ఉండటంతో ఆర్‌సీబీ చాలా సులువుగా ఊదేసింది. కేవలం 15.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి ఆర్‌సీబీ విజయాన్ని అందుకుంది.

స్పోర్ట్స్

## తొలి మ్యాచ్‌లోనే చరిత్ర సృష్టించనున్న ముంబై ఇండియన్స్



ఐపీఎల్-2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. ఆదివారం వాంఖడే వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్ ముంబై తలపడనుంది. అయితే ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌కు ఒక అద్భుతమైన మైలు రాయిని అందుకోనుంది. ముంబై జట్టుకు ఇది 300వ టీ20 మ్యాచ్ కావడం గమనార్హం. తద్వారా టీ20 క్రికెట్ చరిత్రలో 300 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న తొలి ఐపీఎల్ ఫ్రాంచైజీగా ముంబై సరికొత్త రికార్డు సృష్టించనుంది. కాగా ముంబై ఇండియన్స్ ఇప్పటికే ఐపీఎల్ చరిత్రలో తమకంటూ కొన్ని ప్రత్యేక పేజీలను లిఖించుకుంది. ముంబై జట్టు ఈ క్యాష్ రిచ్ లీగ్‌లో ఇప్పటివరకు ఐదు సార్లు ఛాంపియన్స్‌గా నిలిచింది. తద్వారా అత్యధిక సార్లు ఐపీఎల్ టైటిల్ గెలిచిన జట్టుగా సీఎస్‌కేతో కలిసి సంయుక్తంగా ముంబై అగ్రస్థానంలో కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్ ఇప్పటివరకు ఆడిన 299 మ్యాచ్‌లలో 162 విజయాలు నమోదు చేసింది. ఓవరాల్‌గా అత్యధిక టీ20లు ఆడిన జాబితాలో ముంబై ఇండియన్స్ మూడో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో పాకిస్తాన్(303) ఉండగా, రెండో సోమర్‌సెట్(303) కొనసాగుతోంది.

అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడిన టాప్-5 ఐపీఎల్ జట్లు

ముంబై ఇండియన్స్-299 రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు-287

కోల్‌కతా నైట్‌రైడర్స్-281 చెన్నై సూపర్ కింగ్స్-277

ఢిల్లీ క్యాపిటల్స్-274



## లెజెండ్ శరవణనన్ రెండో సినిమా.. తెలుగు ట్రైలర్ చూశారా?

తమిళనాడులో శరవణనన్ స్టోర్స్ అనే వస్త్రదుకాణ యజమానిగా గుర్తింపు తెచ్చుకున్న లెజెండ్ శరవణనన్.. నాలుగేళ్ల క్రితం తన పేరుతోనే తీసిన 'లెజెండ్' సినిమాతో హీరోగా పరిచయమయ్యాడు. ప్రమోషన్ల టైంలోనే విపరీతంగా ట్రోలింగ్‌కి గురైన ఈ చిత్రం.. థియేటర్లలోకి వచ్చిన తర్వాత అంతకు మించిన విమర్శలు ఎదుర్కొంది. దీంతో ఈ హీరో ఇప్పుడు నాలుగేళ్ల గ్యాప్ తీసుకుని ఈసారి కొత్తగా 'లీడర్' మూవీతో వస్తున్నాడు. ఈ మూవీకి ఆర్ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహించగా.. పాయల్ రాజ్‌పుత్ హీరోయిన్‌గా చేసింది. ఆండ్రియా, శ్యామ్, లాల్ లాంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. జిబ్రాన్ సంగీతమందించాడు. ఏప్రిల్ 3న తెలుగు, తమిళంలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆదివారం ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో యాక్షన్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ప్రతి ఫ్రేమ్‌లోనూ భారీతనం కనిపిస్తున్న ఈ మూవీ అయినా శరవణనన్‌కి హిట్ ఇస్తుందేమో చూడాలి?



## 'సైరాట్' దర్శకుడితో విజయ్ వర్మ 'మట్కా కింగ్'.. టీజర్ రిలీజ్

వైవిధ్యమైన పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు విజయ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు మేకర్స్ అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ క్రైమ్ డ్రామా సిరీస్ 'మట్కా కింగ్' విడుదలకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక ప్రైమ్ వీడియో ఈ సిరీస్ త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతుండగా.. టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 1960ల నాటి ముంబై నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. ఒక సాధారణ కాటన్ ట్రేడర్.. అప్పట్లో ముంబైని షేక్ చేసిన 'మట్కా' సామ్రాజ్యాన్ని ఎలా సృష్టించాడు, ఆ తర్వాత ఎలాంటి పరిణామాలు ఎదురయ్యాయి అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సిరీస్ రూపొందింది. ఇందులో విజయ్ వర్మ లీడ్ రోల్ పోషిస్తున్నారు. 'సైరాట్' సినిమా డైరెక్టర్ నాగరాజ్ మంజులే ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్ఆర్ఆర్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది.

## ఎమోషనల్ లవ్ స్టోరీ.. అనకాపల్లి టీజర్ చూశారా?



విక్రమ్ సాహిదేవ్, సంధ్యా వశిష్ఠ, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో వస్తోన్న చిత్రం అనకాపల్లి. ఈ సినిమాకు తమ్మినేని ఖగేశ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి డైరెక్టర్ నక్కిన త్రినాథరావు కథ అందించారు. మూవీ ప్రమోషన్లలో భాగంగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. తాజాగా రిలీజైన అనకాపల్లి టీజర్ చూస్తుంటే ప్రేమకథా చిత్రంగా ఈ మూవీని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రాన్ని భవ్యశ్రీ మూవీ మేకర్స్, నక్కిన నారేటివ్స్ బ్యానర్లపై కంద్రేగుల నాయుడు, నక్కిన త్రినాథరావు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు దేవ్‌జాండ్ సంగీతమందిస్తున్నారు.

## ఇకపై తెలుగులో వరుస సినిమాలు చేస్తా : గోవింద్ వరాహ



ప్రణవ్ రావ్ రాణి, ప్రజక్త గైక్వాడ్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గూగుల్ మై ఫ్రెండ్. ఈ చిత్రాన్ని డాలర్స్ మీడియా అండ్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై దివాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. బహు భాషల్లో పలు హిట్ చిత్రాలతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్న గోవింద్ వరాహ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. 'గూగుల్ మై ఫ్రెండ్' సినిమాకు టి. వెంకటేష్ రెడ్డి, బి.ప్రసన్నాంజనేయులు సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగు, మరాఠీ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. దర్శకుల సంఘం అధ్యక్షుడు వీఎన్ ఆదిత్య, సాయి రాజేశ్, వి సముద్ర, శైలేష్ కొలను, కొండా విజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ చిత్ర సాంగ్స్ లాంఛ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సాయిరాజేశ్ మాట్లాడుతూ – 'మా దర్శకుల సంఘం సభ్యులు, మా ఆత్మీయులు గోవింద్ డైరెక్ట్ చేస్తున్న గూగుల్ మై ఫ్రెండ్ మూవీ సాంగ్స్, టీజర్ ఇతర కంటెంట్ చూశాం. ఈ కంటెంట్ అంతా ప్రామిసింగ్ గా ఉంది. ఒకేసారి తెలుగు, మరాఠీ భాషల్లో ఆయన ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాకు మంచి రిలీజ్ కుదిరి ప్రొడ్యూసర్ కు డబ్బులు, గోవింద్‌కి పేరు రావాలని కోరుకుంటున్నా'అన్నారు. డైరెక్టర్ గోవింద్ వరాహ మాట్లాడుతూ – నేను తెలుగులో బాల, నేను నాన్న అబద్ధం, మనుషులతో జాగ్రత్త వంటి చిత్రాలు రూపొందించాను. మలయాళంలో కొన్ని చిత్రాలు రూపొందించాను. మరాఠీలో ఓ సినిమా తెరకెక్కించాను. తెలుగుతో పాటు ఇతర భాషల్లో గూగుల్ మై ఫ్రెండ్ చిత్రాన్ని రూపొందిస్తున్నాను. తెలుగు డైరెక్టర్స్ అసోసియేషన్ కు ఎన్నికైన నా కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ రోజు మా మూవీ సాంగ్స్ రిలీజ్ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. ఇతర భాషల్లో సినిమాలు చేస్తూ తెలుగు ఇండస్ట్రీకి దూరమవుతున్నానేమో అనిపించిన టైమ్ లో గూగుల్ మై ఫ్రెండ్ అనే సినిమాను రూపొందిస్తున్నాను. ఇకపైనా తెలుగులో వరుసగా చిత్రాలు చేస్తాను. మా నిర్మాతలు ఇస్తున్న సపోర్ట్ వల్లే వరుసగా సినిమాలు చేయగలుగుతున్నాను. ఈ జర్నీలో నాకు సపోర్ట్ చేస్తున్న నిర్మాతలు ఏఎం రత్నం, కెకె రాధమోహన్, చిట్టూరి శ్రీనివాస్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా'అన్నారు.

## బాలయ్య-గోపీచంద్ మలినేని మూవీలో బోల్డ్ భామ... పీరియాడిక్ యాక్షన్ డ్రామాపై పెరిగిన అంచనాలు

టాలీవుడ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్లలో ఒకటైన నందమూరి బాలకృష్ణ – గోపీచంద్ మలినేని జోడీ మరోసారి కలిసి వస్తుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన తాజా అప్డేట్ మరింత హైప్‌ను పెంచుతోంది. ఈ చిత్రంలో బోల్డ్ బ్యూటీ లక్ష్మీ రాయ్ కీలక పాత్రలో నటించనున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నయనతార ఎంపికైన విషయం తెలిసిందే. ఇప్పుడు లక్ష్మీ రాయ్ చేరికతో సినిమాకు గ్లామర్‌తో పాటు కథలో కొత్త మలుపు వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, లక్ష్మీ రాయ్ పాత్ర సినిమా సెకండ్ హాఫ్‌లో ఎంట్రీ ఇస్తుందని, కథను మలుపుతిప్పేలా బలమైన ప్రాధాన్యతతో ఉండనుందని తెలుస్తోంది. గతంలో 'అధినాయకుడు' చిత్రంలో బాలకృష్ణతో కలిసి నటించిన లక్ష్మీ రాయ్, మరోసారి ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం విశేషం. ఈ సినిమాను నిర్మాత సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. సంగీత బాధ్యతలను ఎస్ థమన్ నిర్వహిస్తున్నారు. ఇక ఈ సినిమా గురించి దర్శకుడు గోపీచంద్ మలినేని సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, "గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్... ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉంటుంది" అంటూ భారీ అంచనాలు రేకెత్తించారు. బాలకృష్ణతో మరోసారి పని చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ చిత్రం చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ కెరీర్‌లో 111వ ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న ఈ సినిమా, కథ, టెక్నికల్ వాల్యూస్, స్టార్ కాస్ట్ అన్నీ కలిసి ఒక భారీ విజువల్ ట్రీట్‌గా ఉండబోతుందని టాక్. మొత్తానికి, లక్ష్మీ రాయ్ ఎంట్రీ వార్తతో ఈ ప్రాజెక్ట్‌పై మరింత ఆసక్తి పెరిగింది. ఇప్పుడు అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## చాలా హాట్‌గా, బోల్డ్‌గా.. కాక్‌టెయిల్ 2పై కృతిసనన్ కామెంట్స్ వైరల్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కృతి సనన్ మహేశ్ బాబు, నాగచైతన్య వంటి లీడింగ్ హీరోలతో నటించిన ఈ బ్యూటీ ప్రస్తుతం హిందీ సినిమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. కృతి సనన్ ప్రస్తుతం కాక్‌టెయిల్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 19న గ్రాండ్‌గా విడుదల కానుంది. మోడ్రన్ లవ్, ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో తన పాత్ర తన కెరీర్‌లో ఇప్పటివరకు పోషించనివిధంగా చాలా హాటెస్ట్ అండ్ బోల్డ్‌గా సాగుతుందని చెబుతోంది కృతిసనన్. అంతేకాదు తన రోల్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయడం ఖాయమంటోంది. ఈ మూవీలో రష్మిక మందన్నా, షాహిద్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో రష్మిక మందన్నా, కృతిసనన్ పార్ట్‌నర్స్‌గా కనిపించబోతుండగా.. ఈ కాంబో కథనాన్ని ఆసక్తికరంగా సాగేలా చేస్తుందట. తాజా టాక్ ప్రకారం ఈ ఇద్దరు ఫీ మేల్ స్టార్ల మధ్య వచ్చే సన్నివేశాలు చాలా బోల్డ్‌గా ఉండబోతున్నాయి. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మరో ప్రయోగాత్మక సినిమాతో ప్రేక్షకులను థ్రిల్ అందించడం పక్కా అయిపోయినట్టే. హోమి అడంజనియా డైరెక్ట్ చేస్తున్న కాక్‌టెయిల్ 2 థీమ్, ప్రజెంటేషన్ చాలా బోల్డ్‌గా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. డేరింగ్ స్టోరీ లైన్, స్టన్నింగ్ కాంబోలో వస్తున్న రాబోతున్న ఈ చిత్రంపై ఇప్పటికే అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com